
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం 31, మే 2024








- కెటుగాళ్లు డూప్లికేట్ సిగరెట్ల విక్రయాలు..
- ఐటిసి అడ్డాగా అడ్డగోలు అమ్మకాలు...?
- దనార్జనే ధ్యేయంగా దోచుకుంటున్న దళారులు.
- నిఘా లేని వైనం.. నిద్రవస్థలో ఉన్న అధికారఘనం.

# నకిలీ కింగ్ సైజు..?

కొతగూడెం టౌన్, సూర్య( మేజర్ న్యూస్)- చాయ్ ప్రేమికులకు చాయ్ బిస్కెట్ కాంబినేషన్ ఎంత ఫేమాసో....ఓ దూమపాన ప్రియులకు చాయ్ సిగరెట్ కాంబినేషన్ అంత ఫేమస్. చుట్టా, బీడీ, సిగరెట్ పేరు ఏదైనా అన్నింటా పొగే... తరం మారుతున్న కొద్ది వాటి వాడకం కూడా భారీగా పెరిగింది. పొగాకు ఉత్పత్తి పై ఎలాంటి ఆంక్షలు లేకపోవడం వలన భారీగా సిగరెట్ల తయారీ చేపట్టి కోట్లల్లో లాభాలు అర్జీస్తు ప్రభుత్వనికి పన్ను కడుతు వస్తున్నాయి కొన్ని ప్రైవేట్ సంస్థలు. అక్రమ సంపాదన కోసం ఎలాంటి అనుమతులు తీస్కోకుండా బడా సిగరెట్ బ్రాండ్లను టార్గెట్ గా చేసుకొని వాటిని నకిలీ గా మారుస్తూ వస్తున్నారు మరికొందరు. ఐటిసి(ఇంపిరియల్ టోబాకో కార్పొరేషన్) ఇండియన్ మార్కెట్ లో మంచి పేరున్న సంస్థ.




2 లో..






## డాక్టర్ దాదిగా పేరొందిన మంత్రసాని ద్వాళి ఆకస్మిక మృతి



2 లో..

టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- అరవైడెబ్బయి ఏళ్ల క్రితం తెలుగునాట గ్రామాల్లో ప్రసవాలు ఇళ్లలోనే జరిగేవి. అలోపతీ వైద్యులు లేని రోజుల్లో పల్లెటూళ్లలో మంత్రసానులే మహిళలకు కాన్పులు చేసేవారు.గర్భిణిలు ఎలాంటి ప్రాణాపాయం లేకుండా పిల్లలు కనడానికి ఈ సాంప్రదాయ మంత్రసానులు తోడ్పడేవారు. ఈ నేపధ్యంలో డాక్టర్లు లేని కాలంలో మంత్రసానిగా వ్యవహరించి, గర్భిణులు హాస్పటల్ కు వెళ్లి వృధా ఖర్చు చేయకుండా ఎంతో నేర్పుతో చాకచక్యంతో సాధారణ ప్రసవం చేయడంతో అనేకమంది గర్భిణులకు కడుపు కోతకు దూరం చేయడంతో పాటు, ఎంతోమంది బిడ్డల జన్మకు కారకురాలైన ఆదర్శ మాతృమూర్తి సహజ సిద్ధ ప్రకృతి వైద్యురాలైన బానోత్.ద్వాళి గురువారం నాడు ఆమె అకస్మిక మృతితో స్థానిక మహిళలు దిగ్భ్రాంతికి లోనయ్యారు.ద్వాళి భర్త మద్యా నాయక్ సమాజంలో పేరున్న వ్యక్తి.

# భగవంతుని విశ్వాసంతో ఆరాధించాలి

- బాలాజీ ఆలయాన్ని సందర్శించిన శ్రీశ్రీశ్రీ శ్రీదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- భగవంతుని భక్తులు విశ్వాసంతో ఆరాధిస్తే వారికి మేలు జరుగుద్దని శ్రీ శ్రీ శ్రీ శ్రీదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి పేర్కొన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని ప్రముఖ వైష్ణవాలయం శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు.

2 లో..



# నకిలీ కింగ్ సైజ్...?



ఈ సంస్థ పేరును వాడుకుంటూ కేటుగాళ్ళు నకిలీ సిగరెట్లను మార్కెట్ లోకి చెలామణి చేస్తున్నారు. మార్కెట్ లో మంచి గిరాకీ ఉన్న సిగరెట్ గోల్డ్ ఫ్లాక్ ప్రస్తుతం ఈ సిగరెట్ ధర రూ 17 లకు దుకాణాదారులు విక్రయిస్తున్నారు. ఇదే అదునుగా మార్కెట్లోకి తక్కువ నాణ్యత కలిగిన సిగరెట్లను బ్రాండెడ్ లోగో వేసి ఎవరికి అనుమానం రాకుండా పాన్ షాప్, కిరాణా దుకాణాలు రద్దీగా వుండే ప్రాంతాల్లోని దుకాణాలను టార్గెట్ చేసుకొని అక్రమ సంపాదన కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. మార్కెట్ లో మంచి పేరున్న సంస్థ కాబట్టి వాటిని విక్రయించడానికి దుకాణా దారులు ముందుకొస్తున్నారు. ప్యాకెట్ ధర రూ 170 లు ఉన్న వాటిని దుకాణదారులకు సగం రేటుకి అమ్ముతు సేల్స్ మ్యాన్లను చెప్పు చేతల్లో పెట్టుకుంటూ ఎవరికి అనుమానం రాకుండా ప్రధాన గోడౌన్ ద్వారానే వ్యాపారం చేస్తూ దానర్జన ధ్యేయంగా వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా నడిపిస్తున్నారు.ప్రజారోగ్యలపై పట్టింపు లేకుండా నకిలీ సిగరెట్ లను వివిధ పద్దతుల ద్వారా ప్రధాన గోడౌన్ కి చేరవేస్తూ విచ్చలవిడిగా మార్కెట్ మొత్తం అమ్మకాలు కొనసాగస్తూ వస్తుంటే ఏఒక్క అధికారి అటువైపు చూడకపోవడం హాస్యాస్పదం. ప్రతి రోజు తాము తాగే సిగరెట్ ఒక్కసారిగా దాని రుచిని కోల్పోతుందని గతంలోలా లేదని కొంత మంది దుమపాణ ప్రియులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వీటిపై దుకాణదారులను ప్రశ్నించిన కంపెని వారు సప్లై చేసారంటూ తప్పించుకుంటున్నారు. ఇప్పటికైనా ఇలాంటి నకిలీ సిగరెట్ లను చెల్లమని చేస్తున్న వ్యక్తులను, ప్రధాన గోడౌన్ స్థావారాలపై తనిఖీలు చేయాలని, గట్టి నిఘా వేయాలని దూమపాన ప్రియులు కోరుకుంటున్నారు.

## డాక్టర్ దాదిగా పేరుందిన మంత్రసాని ద్వాలి ఆకస్మిక మృతి

**-ద్వాలి లేని లోటు పూడ్చలేనిది**

లచ్య తండా, సింగ్యతండా వాసులకు ఎన్నో రకాలుగా ఆరోగ్య సలహాలు సూచనలు ఇస్తూ సేవలు అందించారు. స్థానిక ప్రజలు యువకులు ఉద్యోగస్తులు మాట్లాడుతూ మా అందరి తల్లుల సుఖప్రసవానికి ఆమె చేతులు దైవంతో సమానమని హస్తవాస్తి అని కొనియాడారు. మంత్రసాని దాది అనే మారుపేరుతో అందరూ ఆమెను పిలిచేవారని, ప్రస్తుతం గ్రాములు ఉన్న 35 నుంచి 40 సంవత్సరాల యువకులు మంత్రసాని ద్వాలి చేతుల మీదగానే పుట్టిన వారిని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం లేని రోజుల్లో కూడా తనకున్న నైపుణ్యంతో పల్లె వైద్యురాలిగా పేరుపొందింది కీర్తిశేషులు ద్వాళి. దాది అందరిపై ప్రేమ అప్యాయత చూపించేవారు, ఆమె మరణ వార్త విని తండా ప్రజలు,యువకులు, టేకులపల్లి మండల లచ్యతండా ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనై ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని ప్రకటించారు.

## భగవంతుని విశ్వాసంతో ఆరాధించాలి..



ఆయన దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేసిన అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.
తొలుత ఆయనకు శివాలయం నుండి స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దంపతులు, బాలాజీ ఆలయ సిబ్బంది, భక్తులు ఘన స్వాగతం పలికారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పూర్ణకుంభంతో ఆయనకు ఆలయంలోకి స్వాగతం పలికి స్వామివారి దర్శనం అనంతరం ఆయన ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాజీ వేంకటేశ్వర స్వామి ప్రాముఖ్య వివరించారు . దేవాలయ భూములు అన్యాకాంతం కాకుండా కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. దేవాలయ భూములు సాగు చేయడం కౌలు లను సక్రమంగా చెల్లించినప్పుడే ఆలయ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎంతో ప్రాముఖ్యత చెందిన శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి పరిసర ప్రాంతాల్లో జన్మించడం పూర్వజన్మ సుకృతం అన్నారు. స్వామివారిని విశ్వాసంతో ఆరాధిస్తే కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి అన్నారు.భక్తులు స్వామివారి వైభవాన్ని పెంచే విధంగా భక్తులు వాతావరణం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బాలాజీ ఆలయాన్ని దేశ క్షేత్రంగా పేరుగాంచే విధంగా రూపొందించుకోవాలన్నారు. వికాస తరంగిణి ప్రాముఖ్యత గురించి వివరించారు . వికాస తరంగిణి సమాజానికి అవసరమైన సేవలు చేస్తుందని, పిల్లల ఆరోగ్యం పట్ల స్వర్ణామృతం ఔషధాన్ని తయారు చేస్తుందన్నారు. ఈ ఔషధాన్ని మూడు నెలల పిల్లలు నుండి 16 సంవత్సరాల వరకు వాడవచ్చు అన్నారు. నెలకి ఒకరోజు రెండు చుక్కలు వెయ్యాలని దానివలన పిల్లల్లో వచ్చే అన్ని రకాల రుగ్మతలు, వ్యాధులను నియంత్రించవచ్చని అన్నారు. పిల్లలకు విద్య తోపాటు దైవారాధన పెద్దలపట్ల గౌరవాన్ని పెంచే విధంగా పెంచాలని. పిల్లలను యంత్రాలుగా తయారు చేయవద్దని తల్లిదండ్రులకు హితవు బలికారు. సమాజానికి మూలమైన మహిళలకు రుగ్మతులను తొలగించేందుకు వికాస తరంగిణి పనిచేస్తుందన్నారు. మహిళలు వారానికి నాలుగు గంటలు సమయం కేటాయిస్తే రుగ్మతులకు పరిష్కారం ఉంటుందని తెలిపారు. సమాజం కోసం పనిచేసే వారిని ప్రోత్సహించడానికి మేము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. సమాజం కోసం ఉపయోగ పడితే మన జన్మ ధన్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ, ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు, యజ్ఞాచార్యులు ప్రతాపురం గిరిధరాచార్యులు, ఆలయ మాజీ చైర్మన్ వనమా గాంధీ, భక్తులు కల్లోజ్ వెంకటేష్, పర్సా వెంకటేశ్వరరావు, దోసపాటి రాంబాబు, చిన్న జీయర్ స్వామి శిష్య బృందం, ఆలయ సిబ్బంది, మహిళా భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.



## బూర్గంపాడు వైద్యశాలకు ఫ్యాన్లు వితరణ



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)-మండల కేంద్రమైన బూర్గంపాడు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం(సీహెచ్సీ)లో వేసవి నేపధ్యంలో వైద్యం కోసం వచ్చిన రోగుల సౌకర్యార్ధం సారపాకకు చెందిన వ్యాపారి(ఎంఎంటీ ఎంటర్ ప్రైజస్ నిర్వాహకులు కన్నెదారి రమేష్ మూడు ఫ్యాన్లు, సీనియర్ పాత్రికేయులు మహ్మద్ అబ్దుల్ ఘని ఒక ఫ్యాను వితరణ చేశారు. వీటిని ఆసుపత్రి వైద్యురాలు అనితకు అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు రోగుల సౌకర్యార్ధం ఫ్యాన్లు వితరణ చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది భాస్కర్, సురేష్, హరిలు పాల్గొన్నారు.

## ఉపాధి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**-ఎంపీడీవో కార్యాలయంలో వినతి**

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)-ఉపాధిహామీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రఘును కలిసి మండల నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో ఉపాధి పనులు చేస్తున్న కార్మికుల పనిప్రదేశాలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందని, ఆ సమస్యలు అధికారుల దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరించాలని ఆ వినతిలో కోరారు. కొలతల పేరుతో వేతనాలు సరిగా ఇవ్వడంలేదని, రూ.150 నుంచి రూ.100 లోపు మాత్రమే కూలీ పడుతుందని, రూ.300 ప్రభుత్వం నిర్ణయించిన వేతనం ఇవ్వడంలేదని, పనిప్రాంతంలో గాయపడిన వారికి మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడంలేదని, రెండు ఫోటోల పేరుతో కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని ఈ సమస్యలను వెంటనే అధికారులు, ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందించిన వారిలో మండల కార్యదర్శి బయ్యా రాము, సీఐటీయూ మండల కన్వీనర్ బర్ల తిరుపతయ్య, మడకం సోమయ్య, సూర్య తదితరులు ఉన్నారు.



## కెసిఆర్ పాలనతో పోటీ పడలేకపోతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**-మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**



మణుగూరు,సూర్య(మేజర్ న్యూస్)-పదేళ్ల కెసిఆర్ పాలనతో పోటీ పడలేక తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసేలా రేవంత్ రెడ్డి పాలన చేస్తున్నారని పినపాక మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. గురువారం మణుగూరు లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ అంటేనే చారిత్రాత్మక చార్మినార్ కట్టడం ,కాకతీయ శిలాతోరణం ఈ రెండు లేకుండా తెలంగాణకు కొత్త లోగోని తయారు చేయటం అత్యంత దురదృష్టకరమన్నారు . టీఎస్ ను టిజీగా మార్చినంత మాత్రాన రేవంత్ రెడ్డి తెలంగాణ కు ఒరగబెట్టిన మేలిమి ఏమీ లేదని తెలంగాణ సాధించడం కోసం ఏనాడు పోరాటం చేసి ఎరుగని ముఖ్యమంత్రి రేవంత్ తెలంగాణ సాధన ఆకాంక్షలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్నాడని మండిపడ్డారు. తెలంగాణ మూలాలు,కీర్తి పతకాలు మరిచి పాలన చేయటం దారుణమని కేవలం కెసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని భవిష్యత్ తరాలు మరచి పోవాలని కుట్రతో రాష్ట్ర లోగో మార్చుతున్నాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును ఎండగట్టారు.

## పోస్ట్ ఆఫీస్ సెంటర్లో యువకుని హత్య



కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)- పట్టణపరిధిలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్లో యువకుడిని హత్య చేసిన సంఘటన గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగూడెం కూలి లైన్ కు చెందిన గుణదీప్ అనే ఇంజనీరింగ్ విద్యార్థిని మరో యువకుడు కొట్టి చంపాడు. గుణదీప్ (21)హైదరాబాద్లో బీటెక్ చదువుతున్నాడు.వేసవి సెలవులకు కొత్తగూడెం వచ్చిన అతను బాబు క్యాంపు ఖమ్మం బస్ స్టాప్ దగ్గరికి వెళ్ళాడు. అక్కడ ఏం జరిగిందో ఏమో మరో యువకుడు అతన్ని అక్కడే ఉన్న పండ్ల దుకాణం వద్ద నుండి కొట్టుకుంటూ తీసుకొచ్చాడు. పోస్ట్ ఆఫీస్ సెంటర్కి వచ్చేవరకు గుణదీప్ మృత్యువాతపడ్డాడు. తలపై చేయి పక్కన వీపుపై దెబ్బలు ఉన్నట్లు సమాచారం.వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ సంఘటన స్థలాన్ని సందర్శించారు. గుణదీప్ మృతదేహాన్ని కొత్తగూడెం సర్వజన ఆస్పత్రి కి శవ పరీక్ష నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు దర్యాప్ చేస్తున్నారు. ఈ హత్య లో ఇంకెవరైనా ఉన్నారా అనేది పూర్తిగా దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# కోయగూడెం ఓసి నుండి ఇల్లందుకు బొగ్గు రవాణా ప్రారంభించాలి

**-ఆధిపత్య పోరును నివారించాలి...**
**-ఏఐటీయుసి నాయకులు**



అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సభ్యుల సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా వార్షిక సంవత్సరం 2023-2024 ఉత్పత్తి 70 మిలియన్ టన్నులు సాధించడం ఇల్లందు ఏరియా అతి తక్కువ కార్మికులతో 45 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 48.79 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి 108సాధించడం జరిగిందని, ఉత్పత్తి లో భాగస్వామ్యం అయిన కార్మికుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందిని నా వారన్నారు. ఇల్లందు జెకెఓసి బొగ్గు ఉత్పత్తి ప్రస్తుతం రాకపోవడంతో కార్మికులను బదిలీల పర్వం మొదలు పెట్టిన యాజమాన్యం కొయగూడెం ఓసిపి నుండి గత రెండు నెలలుగా బొగ్గు రవాణా రాకపోవడంతో కొల్ హ్యాండ్లింగ్ కార్మికుల భవిష్యత్ ఆగమ్యగోచరంగా మారింది అని ఆవేదన వ్యక్తంచేశారు. బొగ్గు రవాణా టెండర్లని ఆహ్వానించి టెండర్ ఇచ్చిన కూడా కొంతమంది తమ ఆధిపత్యాన్ని చలాయించడం కొసం వర్గాల వారిగా ఏర్పడి బొగ్గు రవాణా కు అడ్డుపడడం విడ్డూరంగా ఉందని, బొగ్గు రవాణా ను చేపించడంలో యాజమాన్యం విఫలమైందని ఆరోపించారు.ఇల్లందు ఏరియా జెకెఓసి విస్తరణ పనులు జాప్యం జరుగుతోందని, దానివల్ల కార్మికుల మరియు ఏరియా పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది అని వారు ఆవేదన వ్యక్తంచేశారు. యాజమాన్యం కెఓసి నుండి ఇల్లందు కొల్ హ్యాండ్లింగ్ కు బొగ్గు రవాణాను త్వరగతిన ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమస్యలపై ఏఐటియుసి ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు చేపట్టనున్నట్లు వారు యునీయన్ గౌరవ అధ్యక్షులు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కేంద్ర కమిటీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారని, ఆయన మళ్లీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది అని వారు తెలిపారు. ఈసమావేశంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, ఫిట్ కార్యదర్శి సంజీవ చారి, పైడిరాజు, ఓరెం శ్రీనివాస్, అబ్దుల్ గఫార్, ఎస్ రవి, రామారావు, విజయ్ కుమార్, వివి శ్రీనివాస్, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండో ఏఎన్ఎంల శ్రమను, త్యాగాన్ని ప్రభుత్వం గుర్తించాలి

**-17 ఏండ్లుగా విధులు నిర్వహిస్తున్న రెండో ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించాలి**
**- ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నర్సింహం**
**- ఉత్సహంగా రెండో ఏఎన్ఎం ప్రథమ మహాసభ**




కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) - దశాబ్దాన్నరకుపైగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న రెండో ఏఎన్ఎంల శ్రమను, త్యాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి క్రమబద్ధీకరణ ప్రక్రియ చేపట్టాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి యం.నర్సింహం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ అనుబంధ రెండో ఏఎన్ఎం అసోసియేషన్ భద్రాద్రి జిల్లా ప్రథమ మహాసభ గురువారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్ లో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సింహా మాట్లాడుతూ 17 సంవత్సరాలుగా ద్వితీయ శ్రేణి ఏఎన్ఎంలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తూ ఆరోగ్య సమాజ నిర్మాణంలో భాగస్వామ్యమవుతున్నారన్నారు. కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సేవలందించారని, అనేక మంది సిబ్బంది కరోనా భారిన పడి మత్యువాతపడ్డారన్నారు. రెండో ఏఎంలు తమను క్రమబద్ధీకరించాలని, భీమా సౌకర్యం కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని దశాబ్దాలుగా పోరాడుతున్నా పాలకులు పెడచెవినపెడుతోందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నారటి ప్రసాద్ మాట్లాడుతూ సమానపనికి సమాన వేతనం చెల్లించాలనే సుప్రీం కోర్ట్ సూచనను పాలకులు తుంగలో తొక్కి రెండో ఏఎన్ఎంలకు కనీస వేతనాలు చెల్లించకుండా వారి శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు. రోజుకు పది గంటలకుపైగా విధులు నిర్వహిస్తున్నా వీరికి గుర్తింపు లేదని అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 16లో రెండో ఏఎంఎంలను చేర్చి రెగ్యులర్ చేయాలనీ, సమ్మెకాలంలో ప్రభుత్వం ఇచ్చిన వంద శాతం గ్రాఫ్ శాలరీని అమలు చేయాలనీ, ప్రసూతి సెలవులు, టిఏడిఏ బిల్లులు, యితర బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే త్రిసభ్య కమిటీని సమావేశపర్చి పనిభారం తగ్గించేందుకు ప్రభుత్వం చొరవతీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వేల్పుల మల్లికార్జున్, ప్రియాంక, రాములమ్మ, ఇందిర, సొందె కృష్ణవేణి, సత్యవాణి, కొమరం బాలనాగమ్మ, బానోత్ పార్వతి, ప్రియాంక, ఇందిర, అరుణ, సారిక, పుష్ప, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# రైతాంగానికి సకాలంలో ఎరువులు, విత్తనాలను అందజేయాలి

**-ఏఐపీకేఎస్ డిమాండ్.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-ఖరీఫ్ సీజర్ ప్రారంభమవుతున్నందున రైతాంగానికి సకాలంలో ఎరువులు విత్తనాలను 75% సబ్సిడీతో అందజేయాలని నకిలీ విత్తనాలను అరికట్టాలని వ్యాపారుల మోసాలను అరికట్టాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఇల్లందు తాసిల్దార్ కు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త రైతులకు క్వింటాకు 500 బోనస్ ఇస్తామని రైతు పాత రుణాలు మాఫీ చేస్తామని రైతు బంధు ఎకరాకు పదివేలు ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చిందని కానీ ఆ హామీని నిలబెట్టుకునే పరిస్థితి కానరావడం లేదని మోసం చేస్తే రైతాంగం ఊరుకోదని తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం తమ హామీలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోవు సీజన్ కు తగిన విధంగా విత్తనాలు ఎరువులు బ్యాంకు రుణాలు రైతాంగానికి అందజేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు ఆవుల కిరణ్, సువర్ణపాక ధర్మయ్య,రైతు సంఘం నాయకులు నూనావత్ తులిష్యా, ఇరుప వెంకటేశ్వర్లు, భానోత్ ఈర్యా, గడ్డం రవి,బుర్ర లక్ష్మయ్య, కోడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**-విత్తనాల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ- పోలీస్ శాఖ..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ శాఖ అధికారి అనూష అన్నారు. మండల కేంద్రంలోని పలు విత్తనాల దుకాణాలను గురువారం వ్యవసాయ, పోలీస్ శాఖ సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. రికార్డులు, స్టాకును పరిశీలించి ప్రభుత్వం ఆమోదించిన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని డీలర్లకు సూచించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి అనూష మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వీడి విత్తనాలు కొనవద్దని, విత్తనాలు కొనేటప్పుడు రసీదు తీసుకోవాలని, పొందిన రసీదు పంట పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలన్నారు. అనంతరం కొత్తగూడెం టాస్క్ ఫోర్స్ సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కమార్ మాట్లాడుతూ గ్రామాల్లోకి దళారులు వచ్చి నకిలీ విత్తనాలు అమ్ముతారని రైతులు అప్రమత్తంగా ఉండాలని, అలాంటి వారి సమాచారం పోలీస్- వ్యవసాయ శాఖ అధికారులకు ఇవ్వాలన్నారు. డీలర్లు నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై పిడి కేసులు పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అంజయ్య, ఏఈఓ ప్రశాంత్, కానిస్టేబుల్, తదితరులు ఉన్నారు.

# పేటలో సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం

అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)-మండల కేంద్రం అశ్వారావుపేటలో గురువారం హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు 54వ ఆవిర్భవ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జునరావు మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం కోసం ఐక్యత మరియు పోరాటం నినాదంతో ఏర్పడిన సిఐటియు కు 54 వసంతాలు నిండాయన్నారు. కార్మిక వర్గాన్ని సమస్యల నుండి కాపాడడం, ఐక్య ఉద్యమాలను అభివృద్ధి, బలోపేతం చేయటంలో సిఐటియు అగ్రభాగాన నిలిచిందన్నారు. అనునిత్యం కార్మిక వర్గం యొక్క హక్కులు, వేతనాలు, ప్రయోజనాలు పని పరిస్థితులు మెరుగు పరచడం కోసం విశేషమైన కృషి చేసిందని అన్నారు. శ్రామిక వర్గం ప్రాణాలర్పించి సాధించినటువంటి హక్కులు చట్టాలను పాలక ప్రభుత్వాలు అమలు చేయడంలేదని, సమ్మె చేసే హక్కును సైతం ప్రశ్నిస్తున్నాయని అన్నారు. పాలక ప్రభుత్వాలు విధానాలు ద్వారా కార్మికులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటూ, క్రూరమైన దాడులకు గురవుతున్నారని అన్నారు. ప్రజలను విభజించడానికి, వారి ఐక్యతను భంగం కలిగించడానికి మితవాద శక్తులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నర్సింహారావు, ఏసు, రాంబాబు, రమేష్, నాగేంద్ర, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.



# భూక్య హర్యా ప్రజల మనిషి - ఆవునూరి మధు



ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)- భూక్య హర్యా ప్రజల మనిషి అని,హర్యా ఆశయం కోసం పోరాడటమే మనం ఆయనకిచ్చేనిజమైన నివాళని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవు నూరి మధు అన్నారు. గురువారం పోచారంలో గ్రామ కార్యదర్శి తుడుం శ్రీను అధ్యక్షతన జరిగిన దశదిన సంతాప సభలో అవునూరి మధు పాల్గొని భూక్య హర్యా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హర్యా నాటి అమరులు చంద్ర పుల్లారెడ్డి, పైలా వాసుదేవరావు, నుండి నేటి ఎల్లన్న, బాటన్న లింగన్నలు నమ్మిన విప్లవ ప్రతిఘటన రాజకీయాల వైపు దృఢంగా నిలబడి నిజాయితీగా పనిచేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ సంతాప సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరావు, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, పోచారం ఆర్గనైజర్ వాంకుడోత్ మోతిలాల్, పోచారం సర్పంచ్ వాంకుడోత్ శ్రీను,మాస్ లైన్ నాయకులు బిచ్చా హరియా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి సంతాపాన్ని ప్రకటించారు.అనంతరం వారు మాట్లాడుతూ హర్యా ఈ ప్రాంత ప్రజల అభిమానంతో గ్రామపంచాయితీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాడని తెలిపారు. ప్రజలకోసం వారి అవసరాల కోసం నిజాయితీగా పని చేసాడని, సాగునీరు, తాగు నీరు, రోడ్లు, గృహాసాదన విద్య, వైద్యం కోసం, వారి హక్కుల కోసం నిలబడ్డాడని వారు కొనియాడారు. ఈ క్రమంలో వచ్చిన పోలీస్ నిర్భంధాలు, మాపియా దాడులని ఎదుర్కొని మొక్కవోని దైర్యంతో పార్టీ కార్యకర్తలని కాపాడుకున్నాడని, చీలికలను బలంగా వ్యతిరేకించాడని, తన కుమారుడు పార్టీ మారిన తాను మాత్రం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ విప్లవ ప్రతిఘటన రాజకీయాలవైపు వైపుదృడంగా నిలబడ్డాడని, అలాంటి వ్యక్తి మరణించడం చాలా బాధాకరం అని అన్నారు.హర్యా మరణం పోచారం గ్రామ కమిటీకి, పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మండల నాయకులు మాలు,నాయకులు రాజాలు, లక్ష్మ, కోటు, జర్పల రాంబాబు,కిషన్, లక్ష్మణ్, మాల్సుర్,వెంకన్న, పాషా,లక్ష్మ,భీముడు,వెంకట్రామ్, బన్సీ, స్వామీ,లచ్చా,భూక్యా నాగేష్, చందా, పండు, లింగయ్య, రాసాల సీతారాములు కాంతమ్మ, లక్సమయ్య, బాలు, తుడుం బాబు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో గురువారం జరిగిన జుంజునూరి వారి వివాహ వేడుకలలో అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా దంపతులకు నూతన వస్త్రాలను బహుకరించి వివాహ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ జిల్లా సభ్యులు, ఫీడ్ దా నీడ్ చైర్మన్ గారపాటి సూర్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## కెబసి లో కార్మికులకు స్కిల్డ్ వేతనాలు చెల్లించాలి

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- కోయగూడెం ఓపెన్ కాస్ట్ బ్లాస్టింగ్ కార్మికులకు స్కిల్డ్ వేతనాలు, కనీస సౌకర్యాలు పిఎఫ్ లెక్కలు, రెండు జతల యూనిఫామ్ , హాస్పిటల్ సౌకర్యం కలిపించాలని ఏఐటీయూసీ ఆద్వర్యంలో గురువారం ఎల్ఎస్ఎన్ యాజమాన్యం ఇంచార్జి రాజ్ మోహన్ రెడ్డికి సమస్యలతోకూడిన మెమొరాండం గురువారం అందజేసినట్లు ఎఐటియుసి మండల సహాయ కార్యదర్శి ఐతా శ్రీరాములు తెలిపారు. అనంతరం శ్రీరాములు మాట్లాడారు. ఎల్ఎస్ ఎన్ యాజమాన్యం చెల్లిస్తున్న ఆన్ స్కిల్డ్ వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోల్ ఇండియా కార్మికులకు రోజుకి ఒక్క కార్మికుడికి రూ. 1199, నెలకు రూ. 31.174 చెల్లి స్తుందని, అదేవిదంగా సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న బ్లాస్టింగ్ కార్మికులకు కోల్ ఇండియా తరహా వేతనాలు చెల్లించాలని, కార్మికుడికి బ్లాస్టింగ్ కోడ్ ప్రకారం రెండు జతలు దుస్తులు ఇవ్వాలని, అవికూడా ఎర్ర రంగు సంబంధించినవి ఉండాలన్నారు. గతంలో ఇదే కెబసిలో అనేక కంపెనీలు ఇచ్చారాని గుర్తు చేశారు.ఎల్ఎస్ఎన్ యాజమాన్యం వెంటనే స్పందించి డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమ్మె చేయడానికి వెనుకాడేది లేదని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, సమ్మయ్య, రమేష్,నర్సింహారావు, భద్ర, సక్రూ, చారి, రామయ్య, మంగిలాల్, సెట్టియా,లాల్ సింగ్,బాబులల్,మాన్ సింగ్, లక్ష్మయ్య, మోహన్,కిషన్,హస్సరామ్,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే జారే ను మర్యాదపూర్వకంగా కలిసిన సుండ్రు విజయ్

- సుండ్రు విజయ్‌ను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే
- గ్రామ సమస్యలపై దృష్టి సారించాలి ఎమ్మెల్యే



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణను చంద్రుగొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుండ్రు విజయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం దమ్మపేట మండలంలోని శాసనసభ్యులు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు సీనియర్ నాయకులు సుండ్రు విజయ్ ను ఆప్యాయంగా పులకరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను గుర్తించి నేరుగా తన దృష్టికి తీసుకొని రావాలన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేసుకుంటూ పోతూ స్థానిక సంస్థలపై దృష్టి సారించాలన్నారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ పూర్తి స్థాయిలో పటిష్ఠంగా ఉండేలా అందరూ కృషి చేయాలన్నారు. సుండ్రు విజయ్ మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయడం జరిగిందన్నారు. తన ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా ఎమ్మెల్యే ను కలవలేక పోయానన్నారు. తన ఆరోగ్యం పరిస్థితి కుదుటపడటంతో నేడు ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు మన్నె వీరేంద్ర, చింతల చందు, పెనుగొండ వెంకటేశ్వరరావు, ఎస్కే సమీర్, తదితరులు పాల్గొన్నారు.

## తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు కు ఘణ నివాళి - సిపిఐ ఎంఎల్ మాస్ లైన్



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు నియోజకవర్గ వార్తలనే కాక జిల్లా స్థాయి వార్తలను రాస్తూ మంచి గుర్తింపు పొందిన నమస్తే తెలంగాణ మాజీ స్టాప్ రిపోర్టర్ తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పత్రికారంగంలో విశిష్ట సేవలు చేశారని ఇల్లందు న్యూ డెమోక్రసీ మాస్ లైన్ పట్టణ కార్యదర్శిషేక్ యాకూబ్ షా వలి అన్నారు. గురువారం ఖమ్మం ఆస్పత్రిలో తుది శ్వాస విడిచిన తమ్మిశెట్టి వెంకటేశ్వర్ల కుటుంబాన్ని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన దీన పరిస్థితిని ప్రభుత్వానికి తెలియజేసి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.తెలంగాణ ఉద్యమంలో తన కలముతో అనేక వార్తలు రాశారని అన్నారు. వెంకటేశ్వర్లు కు నివాళులు అర్పిస్తూ తన కుటుంబానికి బంధుమిత్రులకు తమ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తంచేశారు.

## సీనియర్ జర్నలిస్టు వెంకటేశ్వర్లకు ఇల్లందు ప్రెస్ క్లబ్ మిత్రుల ఘన నివాళి.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు నియోజకవర్గ వార్తలనే కాక జిల్లా స్థాయి వార్తలను రాస్తూ మంచి గుర్తింపు పొందిన సీనియర్ జర్నలిస్ట్ నమస్తే తెలంగాణ మాజీ స్టాప్ రిపోర్టర్ తమ్మిశెట్టి వెంకటేశ్వర్లకు ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుర్రం రాజేష్ ఆధ్వర్యంలో ప్రింట్ మీడియా అండ్ ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టులు ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విశిష్ట సేవలు చేశారని ఇల్లందు న్యూ డెమోక్రసీ మాస్ లైన్ పట్టణ కార్యదర్శిషేక్ యాకూబ్ షా వలి అన్నారు. గురువారం ఖమ్మం ఆస్పత్రిలో తుది శ్వాస విడిచిన తమ్మిశెట్టి వెంకటేశ్వర్ల కుటుంబాన్ని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ఘనంగా సీఐటీయు ఆవిర్భావ దినోత్సవం

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ సీఐటీయూ ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలోగురువారం మున్సిపల్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇల్లందు,పినపాక నియోజక వర్గాలలో ఇల్లందు,టేకులపల్లి,గుండాల, ఆల్లపల్లి మండలాలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.అనంతరం జరిగిన సభలలో అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నరేంద్రమోడీ ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయడం వల్ల దేశంలో కార్మిక కర్షకులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమానికి తాళ్లూరి కృష్ణ అధ్యక్షత వహించగా బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా సీఐటీయూ కార్యచరణ తీసుకున్నాదని అన్నారు.దానికి వ్యతిరేకంగా సీఐటీయూ పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మన్యం మోహన్ రావు కామ నాగరాజు, మహమూద్,వెంకన్న, భద్రూ, వెంకటేశ్వర్లు, మూడు సుగుణ, ఎల్కాపల్లి శ్రీనివాస్, చుక్కా రాంచందర్, హుస్సేన్, రాజు, ప్రేమ్ సింగ్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీషిరిడిసాయిమందిరంలో శ్రీ రుద్ర సహిత శత చండియాగాలు ప్రారంభం



**వైరా.సూర్యమేజర్ న్యూస్:** వైరా పట్టణం లోని సాయినగర్ లో శ్రీ రుద్ర సహిత శత పూర్వక పంచాయతన యాగం శ్రీ షిరిడి సాయి మందిరం వద్ద 30వ తేదీ గురువారం నుండి 1.6.2024నుండి నవమి శనివారం వరకు శాస్త్రానుసారంగా జరుగుతాయని నిర్వాహకులు బ్రహ్మశ్రీ వేదమూర్తులు రంగు పట్ల రాజశేఖర్ శర్మ తెలిపారు. గురువారం నాడు ఉదయం 7 గంటల నుండి గోపూజ మహాగణపతి పూజ పుణ్యాహ వాచనం పంచగవ్య ప్రాసనం దీక్ష కంకణ ధారణ యాగ మండప దేవత కుంభస్థాపనము చతుర్వర్ధ పూజలు మొదలైనవి ఉదయం 10 గంటలకు యోగిని దేవత ఆహ్వానము క్షేత్రపాలక అవాహ న నవగ్రహ వాహన సర్వతో భద్ర మండల పూర్వక ప్రధాన శ్రీ రుద్ర సహిత చండీ పూర్వక పంచాయతన ప్రధాన కుంభ వాహన అగ్నిమధనం హెూమములు భక్తుల మధ్య మొదలైనవి ఐదు గంటలకు శత చండి యాగాంగ భూత హెూమాలు చండీ సప్తశతి హెూమ ప్రారంభం మహా విష్ణు మహాదేవ దేవత హెూమాలు ప్రథమ ద్వితీయ తృతీయ వార చండీ హెూమం నీరాజనం మంత్రపుష్పం బలిహరణ లతో హెూమాలు ప్రారంభమైనాయి. శుక్రవారం శనివారం జరిగే కార్యక్రమ పూజలను రాజశేఖర్ శర్మ వివరించారు. శుక్రవారం ఉదయం ఏడు గంటలకు పూజా కార్యక్రమాలు మొదలై మహా నారాయణ మంత్రం హెూమం అరుణ హెూమం గణపతి ఆధర్వ శీర్ష హెూమాలు వుంటాయిని ఉదయం 10 గంటలకు రుద్రహెూమం శ్రీ చండీ మూల మంత్ర జపం మహాలక్ష్మి హెూమం ఉంటాయని తెలిపారు సాయంత్రం 6 గంటలకు ఆవాహన దేవత హెూమములు సప్తమ అష్టమ నవమ వార చండీహెూమములు జరుగుతాయని తెలిపారు. శనివారం ఉదయం 6 గంటల నుండి నిత్య దేవతార్చన మూల మంత్ర హెూమాలు శాంతిహెూమాలు స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ క్రోది నామ సంవత్సర వైశాఖ బహుళ నవమి ఉదయం 10 గంటల 16 నిమిషాలకు శ్రీ రుద్ర సహిత శత చండీ పూర్వక పంచాయతన మహాయోగ సంపూర్ణ పూర్ణహుతి దీక్ష విసర్జన శ్రీ శివపార్వతుల శాంతి కల్యాణ మహెూత్సవం వేదా ఆశీర్వచనం ఉంటాయని తెలిపారు ఉదయం 11 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామని రాజశేఖర్ శర్మ వివరించారు. కావున భక్తులు ఎల్లరు మూడు రోజులు జరిగే శ్రీ రుద్ర సహిత చండీయాగం లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు కృపా కటాక్షములు పొందగలరని తెలిపారు మొదటి రోజు శత చండి యాగ హెూమం కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని తీర్థ ప్రసాదం స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. హెూమ పూజా కార్యక్రమం లో 5 వ వార్డ్ కౌన్సిలర్ మాదినేనీ సునీత ప్రసాద్ దంపతులు మున్సిపల్ కోప్షన్ సభ్యురాలు నూకల అన్నపూర్ణ ప్రసాద్ దంపతులు రంగా వాసవి సత్య నారాయణ దంపతులు అయ్యప్ప దంపతులు పాల్గొని పూజలు నిర్వహించి హెూమం లో పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారులు ఆదర్శవంతంగా ఎదగాలి

**– క్రమం తప్పకుండా మందులు, రక్తం ఎక్కించుకోవాలి**

**– సంకల్ప సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రాజేశ్ గార్గె**

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): సమాజంలో ఎదిగేందుకు తలసేమియా చిన్నారులు లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటిని అధిగమించి ఆదర్శవంతంగా నిలవాలని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, ప్రముఖ వైద్యులు రాజేష్ గార్గే అన్నారు. గురువారం ఖమ్మం లోని రితన్య ఆసుపత్రిలో గల తలసేమియా డే కేర్ సెంటర్ లో తలసేమియా చిన్నారులు, వారి తల్లిదండ్రుల తో సమావేశం అయ్యారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి చిన్నారి పాఠశాలకు వెళ్లి



చదువుకోవాలి అని సూచించారు. చిన్నారులు చదువుకోవడం ద్వారా వారిలో నైపుణ్యాలతో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు. తల్లిదండ్రులు చిన్నారులను చదివించాలని అన్నారు. చిన్నారులకు సంకల్ప సంస్థ ఎల్లవేళలా అండగా ఉంటుందని, వ్యాధి పట్ల ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలని, రక్తం హెచ్.బి 10 శాతం తగ్గకుండా చూసుకోవాలని అన్నారు. బోన్ మ్యారో చికిత్స చేయించుకున్న చిన్నారుల ఆరోగ్య పరిస్తితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. దాతల సహకారంతో చిన్నారులను కపడుకోగాలుగుతున్నామని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పేద కుటుంబాలకు చెందిన తలసేమియా చిన్నారుల చదువులకు దాతల సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.నారాయణ మూర్తి, సంస్థ బాధ్యులు పి. రావిచందర్, పి. అనిత, పి.పావని, పి.ఉదయ్ భాస్కర్, ఎన్. ఉపేందర్ పాల్గొన్నారు.

# ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం

**పెవిలియన్ గ్రౌండ్లో ఉచిత కరాటే ప్రాక్టీస్**

**- యం.సాయిరేఖ బ్లాక్ బెల్ట్ (థర్డ్ డాన్)**



**ఖమ్మం సూర్యమేజర్ న్యూస్:** : ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం పెవిలియన్ గ్రౌండ్ నందు ఉచిత సమ్మర్ క్యాంప్ కరాటే ప్రాక్టీస్ ఆడపిల్లలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఝాన్సీ లక్ష్మీబాయి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ కోచ్ యం.సాయిరేఖ బ్లాక్ బెల్ట్ (థర్డ్ డాన్) తెలిపారు. ఈ రోజు గురువారం పెవిలియన్ గ్రౌండ్ నందు జరుగుతున్న ఉచిత కరాటే ప్రాక్టీస్ గత అనేక రోజులను పెవిలియన్ గ్రౌండ్ నందు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదుకునే ఆడపిల్లలు ఏదో ఒకరకంగా పురుషుల నుండి దాడులు ఎదుర్కొంటూ మానసిక ఆవేదనకు గురి అవుతున్నారని ఆడపిల్లల ఆత్మ రక్షణ కోసం శారీరక దృఢత్వంకై పురుషుల నుండి దాడులు ఎదుర్కొనేందుకు కరాటే నేర్చుకోవడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు. మానవత్వంతో ఆలోచించి ఆడపిల్లల ఆత్మ రక్షణ కోసం సెల్ఫ్ డిఫెన్స్ పర్ గల్స్ పేరుతో ఝాన్సీ లక్ష్మీబాయి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచితంగా క్యాంపు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు కరాటే ప్రాక్టీస్ అనుభవజ్ఞులైన ట్రైనర్లతో నిర్వహించి అనంతరం ఉచిత సమ్మర్ క్యాంప్ లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ లు అందజేయడం జరుగుతుందని కోచ్ సాయిరేఖ తెలియజేశారు. ఆడపిల్లలు ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ రోజు సమ్మర్ క్యాంప్ ఉచిత కరాటే ప్రాక్టీస్ కార్యక్రమంలో తెలంగాణ



పోలీస్ ట్రైనర్ యం. బాబు, కోచ్ షేక్.షాకీరా, కరాటే నేర్చుకుంటున్న వారిలో తోటపల్లి కాశ్వీ, డి.జాన్సీ, కె. ఆశ్వీత, యు.రామకృష్ణ,కె.హర్ష, డి.సంగీతా, వి.రుషీకా, పి.సత్యకావలి, యం.వాహిణి వాసిని,యం. నిహారిక, యస్.డి.అలీషా, యస్.డి.అలీనా, యస్.డి. అలీఫా,ఆర్.ప్రసన్న, ఆర్. వరుణ్, పి.యుగేందర్ తదితరులు ఉన్నారు.

# మంత్రి పొంగులేటి పర్యటనను జయప్రదం చేయండి

**ఖమ్మం జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ**



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–ఈరోజు న పాలేరు నియోజకవర్గం పరిధి లోని తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు సరికొత్త పంథాకు శ్రీకారం చుట్టారు. క్యాంపు కార్యాలయానికి బాధితులను రప్పించుకునే అవసరం లేకుండా తిరుమలాయపాలెం మండలంలోని ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకునేందుకు గ్రామాలలో పర్యటించనున్నారు కావున కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క పర్యటనను విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ కోరారు.

# రైతులు కొనుగోలు చేసిన ప్రతీ వస్తువు కు రశీదు ఇవ్వాలి

**ఎమ్మార్పీ ధరలకు మించి విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయి**

**కూసుమంచి సహాయ సంచాలకులు ఎస్. విజయచంద్ర**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ రైతులు కొనుగోలు చేసిన ప్రతీ వస్తువు కు రశీదు ఇవ్వాలని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్. విజయచంద్ర అన్నారు. మండలం లోని చెన్నారం, మంగాపురంతండా గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం గోడౌన్లు,ఎరువుల దుకాణాలను గురువారం తనీఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. స్టాక్ పాయింట్ లో రికార్డుల ప్రకారం ఉన్నాయో లేవా అని పరిశీలించారు. అనంతరం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎరువుల దుకాణంలో కొనుగోలు చేసిన వాటిని తప్పకుండా దరఖాస్తు అందించాలని ఆదేశించారు. అదే విధంగా ఎమ్మార్పీ కి మించి ధరలకు విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. దుకాణ యజమానులు తప్పకుండా రికార్డు నిర్వహణ సమక్రమంగా చేపడతారని అన్నారు. సబ్సిడీపై జిలుగులు,జనుములు, సొసైటీలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి. డి.అరుణ్ కుమారి, చెన్నారం సొసైటీ మాజీ చైర్మన్ చింత నిప్పుల సైదులు,చెరువు మాదారం మత్స్య సొసైటీ ఉపాధ్యక్షుడు ధరావత్ రాధాకృష్ణమూర్తి, రైతు ప్రతినిధులు సుల్తాన్, వీరబాబు,ఏఈవో శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమతంగా ఉండాలి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ గొర్రెల,మేకలకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలని పశు సంవర్ధక శాఖ చెరువుమాదారం వైద్యశాల జూనియర్ అసిస్టెంట్ యం.స్వరూప సూచించారు. మండలం లోని బైరవునిపల్లి లో గురువారం గొర్రెలు, మేకలకు చిటికె వ్యాధి రాకుండా టీకాలు వేసే కార్యక్రమం ను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రైతులు గొర్రెలకు,మేకలకు వ్యాధులు రాకుండా ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గొర్రెల పెంపకందారులు సీజనల్ వ్యాధుల పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పెంపకందారులు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు వాటి సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. టీకాల కార్యక్రమం ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ గొర్రెల,మేకల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు మలేబోయిన ఉపేందర్ కార్యదర్శి నూక వెంకటేశ్వరరావు సభ్యులు కనక బండి కనకరాజు,చల్లా కృష్ణ,బాలిన కృష్ణంరాజు, గోపాల మిత్రులు వేనేపల్లి వెంకటేశ్వరరావు,ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# 76 అడుగుల మేరీ మాత విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బిషప్‌లు

**కళారూపాలతో శోభాయాత్ర
నిర్వహిస్తున్న కళాకారులు
వైభవంగా 76 అడుగుల మేరీమాత
స్వరూపం ఆవిష్కరణ
వేడుకగా ఫాదర్ కొమ్ము ఆంటోనీ గురుత్వ
రజితోత్సవ సంబురం
హాజరైన ఖమ్మం బిషప్ సగిలి ప్రకాష్, పలు
జిల్లాల బిషప్ లు, మత గురువులు
నేత్రపర్వంగా కళారూపాలతో శోభాయాత్ర.**









కూసుమంచి, సూర్య మేజర్ న్యూస్...
పాలేరు మేరీ మాత పుణ్యక్షేత్రంలో గురువారం సాయంత్రం ఆసియా ఖండంలోనే అతిపెద్ద 76 అడుగుల అద్భుతాల దేవ మాత మేరీ మాత స్వరూపం ఆవిష్కరణ మహోత్సవం వైభవంగా జరిగింది. పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము అంటోని మత గురువుగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిల్వర్ జూబ్లీ ఉత్సవం వేడుకగా నిర్వహించారు. తొలుత పాలేరు చెక్పోస్ట్ నుంచి మేరీ మాత పుణ్యక్షేత్రం వరకు కళారూపాలతో శోభాయాత్ర నేత్రపర్వంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన డప్పు, కోలాటం, కొమ్ము నృత్యాల కళాబృందాలు పలు వాయిద్య పరికరాలతో ప్రత్యేక వేషధారణలో నిర్వహించిన ఈ శోభాయాత్ర అందరిని ఆకట్టుకుంది. ఈ శోభాయాత్ర లో పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము అంటోనీ,ఖమ్మం పీఠాధిపతి డాక్టర్ సగిలి ప్రకాష్, నల్గొండ బిషప్ కరణం ధమన్, వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుముల బాల, ఖమ్మం విశ్రాంత బిషప్ మైపన్ పాల్, వరంగల్ ప్రొవెన్షియల్ సుపీరియర్ సిస్టర్ బిజీ జోసప్ లను అలంకరించిన ప్రత్యేక వాహనంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పుణ్యక్షేత్రం ప్రత్యేక ముఖద్వారాన్ని , ఏసుప్రభు విగ్రహాలను అతిథులు ఆవిష్కరించి ఆ తర్వాత గుహాలయం లో ఉన్న చిన్న మరియమాత విగ్రహాన్ని సెయింట్ ఆంథోనీ విగ్రహాన్ని బిషప్ లు ఆవిష్కరించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల అనంతరం 76 అడుగుల అద్భుతాల మేరీ మాత స్వరూపాన్ని ఖమ్మం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ నల్గొండ బిషప్ కరణం ధమన్, వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుముల బాల, ఖమ్మం విశ్రాంత బిషప్ మైపన్ పాల్ వరంగల్ ప్రవెన్షియల్ సుపీరియర్ సిస్టర్ బిజీ జోసెఫ్ , ఫాదర్ కొమ్ము అంథోని భక్తుల కరతాల ధ్వనులతో జయహో మేరీ మాత, జయహో మెస్సయ్య నినాదాలు మధ్య కన్నుల పండువగా ఆవిష్కరణ వేడుక నిర్వహించారు. అనంతరం ప్రత్యేక వేదికపై పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంథోని 25 వసంతాల గురుత్వా సిల్వర్ జూబ్లీ ఉత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. విద్యార్థుల స్వాగత నృత్యంతో ప్రారంభమైన ఈ వేడుకల్లో ఖమ్మం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్, నల్గొండ బిషప్ కరణం ధమన్, వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుముల బాల, ఖమ్మం విశ్రాంత బిషప్ మైపన్ పాల్, వరంగల్ ప్రొవైన్షియల్ సుపీరియల్ సిస్టర్ బిజీ జోసెఫ్, ఫాదర్ కొమ్ము అంటోనీ లు దైవ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఖమ్మం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ ఏసుప్రభు మార్గం సకల జనులకూ మార్గదర్శకం అన్నారు. శాంతి, సమాధానం , ప్రేమ ,దయ, కరుణ లను అందరికీ పంచి విశ్వ మానవ సౌభ్రాతృత్వాన్ని క్రీస్తు ప్రభువు అనుసరించారని తెలియజేశారు. ఏసుప్రభుకు జన్మనిచ్చిన మరియమాత దేవ మాతగా అందరికీ కరుణాకటాక్షాలను అందిస్తున్నారన్నారు. పాలేరు పుణ్యక్షేత్రంలో ఆసియా ఖండంలోనే అతిపెద్ద 76 అడుగుల మేరీమాత స్వరూపం నిర్మించడం వలన ఈ పుణ్యక్షేత్రం దేశ ,విదేశాలలో ప్రసిద్ధి పొందుతుందని వివరించారు. పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంటోనీ మాట్లాడుతూ తాను గత 25 సంవత్సరాలుగా మత గురువుగా వివిధ ప్రాంతాలలో పనిచేసిన భాగ్యం లభించిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాలతో పాటు వివిధ గ్రామాలలో ప్రజల కష్ట సుఖాలలో భాగస్వామ్యం అయి ఆధ్యాత్మిక, సామాజిక సేవల్లో పాల్గొనే గౌరవం దక్కిందన్నారు. మరియమాత తనకు అందించిన వాక్కు ప్రకారం పాలేరు పుణ్యక్షేత్రంలో 76 అడుగుల అద్భుతాల మేరీ మాత స్వరూపం నిర్మించే అరుదైన అదృష్టం తనకు లభించిందని పేర్కొన్నారు. మేరీ మాత స్వరూపం నిర్మాణం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు భక్తులకు ఏడు అద్భుతాలు జరగడం పాలేరు పుణ్యక్షేత్రం మహిమను తెలియజేస్తుందన్నారు. పాలేరు మేరీ మాత పుణ్యక్షేత్రం గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రఖ్యాతి పొందుతుందని ఫాదర్ కొమ్ము ఆంటోనీ వివరించారు. అనంతరం ఫాదర్ కొమ్ము అంథోని ని బిషప్ లు, మత గురువులు గజమాలలతో, శాలువాలతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఫాదర్ డానియల్, కొమ్ము ప్రసాద్ అందించిన ఆధ్యాత్మిక సంగీత విభావరి అందరినీ ఉర్రూతలూగించింది. ఈ వేడుకల్లో ఉత్సవాల కమిటీ కన్వీనర్ కొమ్ము ప్రసాద్, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన వందమంది మత గురువులు, మఠకన్యలు, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎలాంటి విత్తనాల కొరత లేదు

**– జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



ఖమ్మం, (సూర్య బ్యూరో): జిల్లాలో ఎలాంటి విత్తనాల కొరత లేదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి జిల్లాలో విత్తనాలు, వానాకాలం పంట సాగుపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వానాకాలం దగ్గర్లో ఉన్నట్లు, రుతుపవనాలు త్వరలో ప్రవేశించనున్నట్లు తెలిపారు. వచ్చే నెల రోజులు రైతులకు ఎంతో కీలకమని, రైతులు సాగు పనుల్లో నిమగ్నమవుతారని అన్నారు. విత్తన డీలర్లు, డిస్ట్రిబ్యూటర్ లతో వారం క్రిందట సమావేశం నిర్వహించి, విత్తన అమ్మకాలు, రైతులకు సహకారం పై దిశానిర్దేశం చేసినట్లు ఆయన అన్నారు. జిల్లాలో పోలీస్, వ్యవసాయ అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటుచేసి, ప్రతి విత్తన షాపును తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. అధీకృత విత్తన డీలర్లు రైతులకు, ప్రభుత్వ యంత్రాంగానికి సహకరిస్తామని తెలిపినట్లు ఆయన అన్నారు. పత్తి 201834 ఎకరాల్లో సాగు అంచనా ఉన్నట్లు, ఇందుకై ఎకరాకు 2 ప్యాకెట్ల విత్తనాలు అవసరం కాగా, మొత్తంగా 4 లక్షల ప్యాకెట్లు అవసరం వున్నదని, 5 లక్షల 60 వేల ప్యాకెట్లను ప్రణాళిక చేసినట్లు, ఇప్పటికే జిల్లాకు 4 లక్షల 50 వేల ప్యాకెట్లు అందినట్లు, ఇంకనూ విత్తనాలు రవాణాలో జిల్లాకు వచ్చుటకు ఉన్నట్లు ఆయన అన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. పచ్చి రొట్టె విత్తనాలు జిల్లాకు 21 వేల 200 క్వింటాళ్ల కేటాయింపు జరగగా, 14 వేల క్వింటాళ్ల విత్తనాలు వచ్చాయని, ఇప్పటికి 11 వేల క్వింటాళ్ల విత్తనాలు అమ్ముడవగా, ఇంకనూ 3 వేల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో వున్నాయన్నారు. ఇంకనూ 7 వేల క్వింటాళ్లు త్వరలో వస్తాయన్నారు. విత్తనాలను ప్రభుత్వం 60 శాతం సబ్సిడీపై రైతులకు అందిస్తున్నదని ఆయన తెలిపారు. రైతులు పాస్ బుక్ తో వస్తే, రెండున్నర ఎకరాలకు ఒక బ్యాగ్ రైతులకు సబ్సిడీపై అందిస్తామన్నారు. షాపులలో సేల్స్ మెన్ పెంచుతామని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విత్తన విక్రయ కేంద్రాల్లో మౌళిక సదుపాయాల కల్పన చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో పోలీస్, వ్యవసాయ అధికారులతో 21 టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పాటుచేసి, తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. లూజ్ విత్తనాలు, లైసెన్స్ లేకుండా అమ్మకాలు, కాలం చెల్లిన విత్తనాల అమ్మకాలు, అధిక ధరలకు అమ్మకాలు దృష్టికి వస్తే సమాచారం ఇవ్వాలన్నారు. రైతుల సంక్షేమం కోసం సమిష్టిగా బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ శాస్త్రవేత్త డా. రవి కుమార్, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట రమణ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చావా దుర్గ సేవలు ప్రశంసనీయం...!

**35 ఏళ్లగా నేలకొండపల్లి లో సేవలు**

**పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మానం**

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ గురువారం పదవీ విరమణ చేసిన చావా దుర్గ సేవలు ప్రశంసనీయం అని పలువురు పేర్కొన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీహెచ్వి గా పదవీ విరమణ సందర్భంగా గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్. ఆర్. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ....నేలకొండపల్లి మండలం లో గత 35 ఏళ్ల గా వైద్య సేవలు అందించే అవకాశం లభించటం హర్షణీయం అన్నారు. సొంత మండలం లోనే తన ఉద్యోగం మొత్తం చేసిన దుర్గ విధుల పట్ల అంకిత భావంతో పని చేసిందని అన్నారు. తన వృత్తి పరంగా అనేక మార్లు ఉత్తమ ఉద్యోగి గా అవార్డులు,సన్మానాలు అందుకున్నారని అన్నారు. వృత్తి పరంగా పదవి విరమణ పొందినప్పటికీ ప్రజలకు ఇంకా సేవలు చేయాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ మంగళ, డాక్టర్ రాజేష్, ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనిల్ కుమార్,తెల్లగమళ్ళ కల్పన,శ్రీదేవి, అనురాధ,జ్యోతి,నాగమణి సిబ్బంది వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## ప్రభువైన క్రీస్తును పోలి నడుచుకోవాలి

**స్థానిక సంఘ కాపరి.వి.డేవిడ్ రాజు**

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
మండల పరిధిలోని నాచేపల్లి గ్రామంలో పరలోకపు గవిని ప్రార్థన మందిరం స్థానిక సంఘ కాపరి.వడ్లమూడి డేవిడ్ రాజ్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు బంధువులు,స్నేహితులు, రక్తసంబంధీకుల మధ్య కలకొండ నాగరత్నం మనవరాలు,సురేష్ - రమాదేవి కుమార్తె సిరివెన్నెల ఓణీల అలంకరణ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ డేవిడ్ రాజు మాట్లాడుతూ... ఇది యెహోవా ఏర్పాటు చేసిన దినము,ఈ దినమందు ఉత్సాహించే సంతోషించుడని లేఖనాలు సెలవిస్తున్నాయని అన్నారు. దేవుని యందు భయభక్తులు కలిగి



ఉండుట జ్ఞానానికి మూలం అని తెలిపారు. యెహోవా దయాళుడు ఆయన కృప నిరంతరము ఉంటుందని వెల్లడించారు. దేవుని యందు భయభక్తులు గల వారి చుట్టూ ఆయన దేవదూతలు కాపలా ఉండి వారి నిరక్షించునని తెలిపారు. మనసు మార్చుకుని క్రీస్తు నందు నూతన మగట వలన రూపాంతరము పొందమని వెల్లడించారు. అనంతరం పాస్టర్ వీరబాబు మాట్లాడుతూ క్రీస్తులో ఎలా జీవించాలనేసత్యాన్ని వెల్లడించారు. ఆయన కృపలో నిరంతరము వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ పెద్ద కాలపంగు బాబురావు,సంఘ విశ్వాసులు, బంధువులు,స్నేహితులు, రక్తసంబంధీకులు తదితరులు పాల్గొన్నారు.



# అంతా... నా ఇష్టం

**నేను మోనార్కును**
**నన్ను ఎవరూ ఏం చేయలేరూ.....**
**ఒక్కొక్క తీర్మానమునకు 5వేలు**
**వసూళ్ల పర్వం**
**- అండదండలు ఎవరివి.....?**
**సిబ్బందిపై హార్స్ మాటలు**
**- చులకన భావం**
**భయం గుప్పెట్లో పారిశుద్ధ కార్మికులు**



కల్లూరు సూర్య మేజర్ న్యూస్(మే31): అంతా నా ఇష్టం నన్నదిగేదెవరు నేను మోనార్క్ ను నేను ఎవరి మాట వినను నన్ను ఎవరూ ఏమి చేయలేరు. తాను ఆడింది ఆట పాడింది పాట .అధికారులు అదే తంతుగా కట్టడి చేయవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్టణంలో చర్చ%శీ%శానీయ మవుతుంది. ఇతని ఆగడాలకు అద్దె లేదు.... పెట్టేవాడు మనవాడైతే ఏ మూలన కూర్చున్న దానంతట అదే అక్కడకు వచ్చి చేరుతుందన్న నానుడి ఇతనికి కచ్చితంగా సరిపోతుంది. పారిశుద్ధ కార్మికుల పైనా.... మీ ప్రతాపం .ఈ మోనార్క్ కు కాపు కాసేవారు లేకపోలేదు..... ఇది యిలా ఉండగా కల్లూరు మేజర్ గ్రామపంచాయతీలో రెక్కాడితేగాని డొక్కాడని పేదవారు, రోగం వచ్చిన రొప్పు వచ్చిన ఓపిక పట్టి ఈ పనినే నమ్ముకుని కాయ కష్టం చేస్తూ రాత్రనకా,పగలనకా పనిచేస్తూ వచ్చే డబ్బులతో వారు బతుకీడుస్తున్నారు. కొంతమంది పారిశుద్ధ కార్మికులు రోగాల బారిన, ప్రమాదాలు బారినపడి తనువులను చాలించిన సందర్భాలు కూడా ఉన్నాయి.గ్రామ పంచాయతీలో పనిచేసే వారందరూ దళిత,బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఉన్నారు.వీరి పక్షాన అడిగే వారు ఎవరు ఉంటారని ధీమా... అట్లాంటి వారిపై ములుగే నక్కపై తాటికాయ పడ్డట్టు ఐదు నెలలుగా జీవితాలు రాక ఇబ్బందులు పడుతున్నారు. ఈ తరుణంలో సుమారు 8 మంది వద్దకు వెళ్లి గ్రామపంచాయతీలో పని చేస్తున్నటువంటి వారి జీతాలు పడుతున్నాయన్న సమాచారం తెలుసుకొని, మీకు తీర్మానం రాయాలి దాని కోసం ఐదు వేలు కావాలి. పెద్ద సార్లు అడిగారు మీరు డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి తీసుకొచ్చాడు.ఇలా కొన్ని రోజులుగా ఒత్తిడి చేస్తున్న సమయంలో ఒక్కసారిగా ఏప్రిల్ నెలలో ఐదు నెల జీతం పడటంతో మోనార్క్ వెంటనే పసిగట్టి డబ్బులు డిమాండ్ చేయడం మొదలుపెట్టాడు. గత్యంతరంలేక ఎవరికి చెప్పుకోలేక, తెలియక ఎదురు మాట్లాడితే ఎక్కడ ఇబ్బంది పెడతారో అధికారులందరూ ఆ మోనార్కు మాటే వింటారు. మనం చెప్పేది ఎవరు వినరని భయపడి 5 వేల రూపాయలు ఇచ్చుకున్నారు. దీంతో సుమారు 8 మంది నుండి 5 వేలు చొప్పున 40 వేల రూపాయలు ఇచ్చినట్లు తెలిసింది.ఇది కాస్త ఆ నోట, ఈ నోట పడి బయటకు రావడంతో మోనార్కు ఉలిక్కిపడి తేరుకొని ఇదంతా ఉత్తిత్తి వ్యవహారం అని మేనేజ్ చేయడం ప్రారంభించాడు.డబ్బులు ఇచ్చిన వాళ్ల కడుపు మండి డబ్బులు తీసుకొని ఇంకా మా తీర్మానాలు మా చేతికి ఇవ్వకుండా బుకాయిస్తాడా అంటూ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిలదీసినట్లు విశ్వసనీయ సమాచారం తెలిసింది.గ్రామపంచాయతీ కార్యాలయంలో గందరగోళం పెద్ద ఎత్తున జరగడంతో చిలికి చిలికి గాలి వానలా మారిన అక్రమవసూళ్ల వ్యవహారం ఎవరి మెడకు ఇది చుట్టుకుంటుందోనని ప్రస్తుతం తాను చేసే పనుల నుండి తప్పించి, వేరే పనిని అప్పగించినట్లు సమాచారం తెలియ వచ్చింది.పారిశుద్ధ కార్మికులు వారి కష్టం ఎంతో మనకు తెలుసు. భయంకరమైన దుర్వాసన,దుర్గంధం వెదజల్లుతున్న వాంతులు వచ్చే పరిస్థితులన్న వాటిని భరిస్తూ రోగాల బారిన పడుతున్న కుటుంబ భారముతో బతుకిడుస్తున్న వారి కష్టములోనే కొంత సొమ్ము కాజేయడం ఎంత దుర్మార్గమైన పని ఆలోచించాలి.నెలంతా కష్టపడితే వచ్చే పదివేలలో 15 రోజుల పనికి సంబంధించిన కూలి దోచుకోవడం క్షమించరాని నేరం.ఇంత జరుగుతున్న ఎందుకు నిర్లక్ష్యపు నీడలో అధికారులు ఉన్నారు వారి ప్రమేయం ఏమైనా ఉన్నదా అన్న అనుమానాలు కూడా లేకపోలేదు ఈలాంటి అక్రమాలకు,ఆగడాలకు పాల్పడిన వ్యక్తిపై తగు విచారణ జరిపి ఈ చీడపురుగుని శాశ్వతంగా తొలగించాలని, మోనార్కు ఆగడాలకు అడ్డుకట్ట వేయకపోతే భయం గుప్పెట్లోనే పరిశుద్ధ కార్మికులు ఉండే ప్రమాదం పొంచిందని పారిశుద్ధ కార్మికులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

**తీర్మానాలు ఎక్కడ**

గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు తీర్మానాలు ఎవరు రాయమన్నారు, ఎవరు వ్రాశారు,ఇవ్వకుండా ఎందుకు దాచి పెట్టారు, రికార్డులలో రాశారా, అన్న విషయాలు మనకు తెలియాల్సి ఉంది. ఎప్పుడో రాసిన తీర్మానాలు ఇప్పటివరకు రికార్డులలో నమోదు చేసి వారికి ఎందుకు ఇవ్వలేదు తెలియాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది.ఇది ఇలా ఉంటే కోసం మెరుపు ఏమిటంటే తీర్మాన కాపీలు ఓ బిల్ కలెక్టర్ దగ్గర ఉన్నట్లు సమాచారం తెలియ వచ్చింది.

**అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి**

గ్రామపంచాయతీలో తీర్మానంల కోసం పారిశుధ్య కార్మికులపై ఒత్తిడి తెచ్చి ఇబ్బందులకు గురిచేసి డబ్బులు వసూలు చేసిన మోనార్క్ పై జిల్లా పంచాయతీ అధికారి దృష్టి సారించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**గ్రామపంచాయతీ ఈవో వివరణ కోరగా**

ఇట్టి విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి ని వివరణ కోరగాఈ విషయం నా దృష్టికి రాలేదని ఒకవేళ ఎవరైనా నా దృష్టికి తీసుకువస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# విత్తన పరీక్షల్లో వేగం పెంచి విత్తన విక్రయాలకు చర్యలు తీసుకోవాలి



**- జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

ఖమ్మం, (సూర్య బ్యూరో): విత్తన పరీక్షల్లో వేగం పెంచి, విత్తన విక్రయాలకు త్వరితగతిన చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్, రఘునాథపాలెం లోని భూసార పరీక్షా కేంద్రం సందర్శించి, విత్తన తనిఖీల ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. విత్తనాలు జిల్లాకు చేరగానే, సంబంధిత పరీక్షలు చేపట్టి, శాంపిల్ ఇచ్చిన 4 రోజుల్లోనే నివేదిక ఇవ్వాలన్నారు. పరీక్షల్లో జాప్యం జరిగితే, విత్తనాలు రైతులకు అందడంలో ఆలస్యం అవుతుందని ఆయన తెలిపారు. అనంతరం కలెక్టర్, రఘునాథపాలెం పీఏసీఎస్ సందర్శించి, అక్కడ ఉన్న రైతులతో సంభాషించారు. ఏ పంట సాగు, విత్తనాల సబ్సిడీ, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మిర్చి, పత్తి, వరి సాగుచేస్తున్నట్లు, సమస్యలు లేవని రైతులు కలెక్టర్ తో అన్నారు. కలెక్టర్, రైతులకు జీలుగ విత్తనాల పంపిణీ చేశారు.అనంతరం రఘునాథపాలెం లోని జై కిసాన్ విత్తన షాపును కలెక్టర్ తనిఖీ చేశారు. పత్తి విత్తనాల ప్యాకెట్ల గ్రోత్ టెస్ట్, ఇన్వాయిస్, షాపు లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, రైతుల రిజిస్టర్, స్టాక్ బోర్డ్ లను తనిఖీలు చేశారు. స్టాక్ వివరాలు బోర్డుపై ప్రదర్శించాలని, రైతులకు విత్తనాల లభ్యతపై అవగాహన కల్పించాలని అన్నారు. ఒకే రకమైన విత్తనాలు కొనకుండా, అన్ని రకాల విత్తనాలు ఒకే దిగుబడి ఇస్తాయని రైతుల్లో చైతన్యం తేవాలన్నారు. అధికారులు విత్తనాల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. విత్తన రాయితీలపై రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు తదితరులు ఉన్నారు.







## నేడు తిరుమలాయపాలెం మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం సూర్య ప్రతినిధి: తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో శుక్రవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా మండలంలోని కొక్కిరేణి, ఎర్రగడ్డ, గోపాలపురం, తిమ్మక్కపేట, తాళ్లచెర్వు, బీరోలు, ఏలువారి గూడెం, బంధంపల్లి, బచ్చోడుతండా, సోలిపురం, రాజారామ్, పైనంపల్లి, జూపెడ, కాకరవాయి, సుద్దవాగుతండా, ముజాహిద్ పురం , ఏనుకుంట తండా, మంగళిబండతండా, రఘునాథపాలెం గ్రామాల్లో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు నేరుగా మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చని దయాకర్ రెడ్డి తెలిపారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

ఖమ్మం, (సూర్య బ్యూరో): అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం రాములు తండా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ చేశారు. పాఠశాలకు మంజూరు నిధులు, చేపట్టిన పనులు, పూర్తయిన పనులు, ఇంకనూ పూర్తి కావాల్సిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అడ్వాన్స్ ఎంత అందినది, పనులు పూర్తయిన వాటి విలువ వివరాలు అడిగారు. పూర్తయిన పనులకు వెంటనే బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలల పునఃప్రారంభం లో వచ్చే పిల్లలకు తమ పాఠశాలలో స్పష్టమైన మార్పు రావాలన్నారు. బడిబాట కార్యక్రమం పై దృష్టి పెట్టాలని, పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ తనిఖీల సందర్భంగా డిఇఓ సోమశేఖరశర్మ, ఎంఇఓ శ్రీనివాస్, ఆర్ అండ్ బి డిఇ చంద్రశేఖర్, పాఠశాల హెచ్ఎం, అధికారులు, తదితరులు ఉన్నారు.



# ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఎస్ ఈ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సిఐటియు నూతన జెండా దిమ్మెను జెండాను ఈశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణలు ప్రమాదకరంగా మారాయని పేర్కొన్నారు. దేశంలో అత్యంత కీలకమైన విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టె విధానాలను పోరాటాల ద్వారానే ప్రతిఘటించాలని విజ్ఞప్తి చేశారు. ఐక్యత పోరాటం నినాదంతో 1970లో సిఐటియు ఆవిర్భవించిందని సంఘటిత అసంఘటిత రంగాల కార్మికుల సమస్యలపై సమస్యల పోరాటాలను సిఐటియు నిర్వహించిందని గుర్తు చేశారు. కార్మిక హక్కుల రక్షణలో సిఐటియు నిర్వహిస్తున్న పాత్ర అత్యంత కీలకమైందని పేర్కొన్నారు. సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి మాట్లాడుతూ విధానాల ప్రాతిపదికన కార్మిక వర్గాన్ని ఐక్యం చేయటంలో సిఐటియు కృషి మరువలేనిదని పేర్కొన్నారు. కులం మతం ప్రాంతీయ అసమానతలకు వ్యతిరేకంగా కార్మిక వర్గా న్ని ఐక్య పోరాటాల వైపు సిఐటి యు నడిపిస్తుందని తెలిపారు. అనేకమంది కార్మిక నాయకులు ప్రభుత్వాల యాజమాన్యాల నిర్బంధాలను ఎదిరించి సిఐటియుని బలోపేతం చేశారని గుర్తు చేశారు. ఆర్థిక రంగంలో వచ్చిన సంస్కరణలకు వ్యతిరేకంగా దేశంలోని కార్మిక సంఘాలన్నింటిని సమస్యల ప్రాతిపదికన ఐక్యం చేయడంలో సిఐటియు విజయవంతమైందని పేర్కొన్నారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం వందలాది కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి హక్కులను సాధించిన ఘనమైన చరిత్ర సిఐటియుకి ఉందని, సిఐటియుని మరింత బలోపేతం చేయటం ద్వారా మాత్రమే కార్మిక వ్యతిరేక చట్టాలను ప్రభుత్వ విధానాలను ఓడించగలమని పేర్కొన్నారు. ఆర్థిక సామాజిక సాంస్కృతిక రాజకీయ అసమానతులకు వ్యతిరేకంగా సిఐటియు నిర్వహిస్తున్న పోరాటాలను మరింత ఉధృతం చేయాలని పోరాటాలను అన్ని స్థాయిలలో విస్తృతం చేసి సంఘటిత పరచాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జరిగిన ఈ సభకు తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ యుఈఈయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లి వెంకటరాజు అధ్యక్షత వహించగా తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ యుఈఈయు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ స్వామి, జిల్లా అధ్యక్షులు కొలగాని రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు కూను రాజు, శ్రీనివాస్, అంకిరెడ్డినర్సింహారావు, కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి పులి గణేష్, భద్రాచలం డివిజన్ కార్యదర్శి పదిలం శ్రీనివాస్, కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు జి.వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షురాలు లీలావతి, కొట్టెం వెంకటేశ్వర్లు, జిల్లానాయకులు సురేష్, రాఘవేంద్రరావు, సీతారాములు, కొండా రాధాకృష్ణ, రవితేజ, రవి, ఉదయ్, వర్మ మధు, సాయికిరణ్, జె కే శ్రీను, అడగొళ్ళరవి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు రెస్ట్ షెల్టర్ నిర్మించాలి

**–ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో సివిల్ అధికారులకు వినతి పత్రాలు అందజేత**



మణుగూరు,సూర్య(మేజర్ న్యూస్)– కూనవరం రైల్వే గేట్ సమీపంలో సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల విశ్రాంతి షెల్టర్ నిర్మించాలని కోరుతూ ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో గురువారం రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు సివిల్ అధికారి డివైఎస్ఈ పాత్రుడుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు ఏరియా అధ్యక్షుడు అంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ ఏరియా సివిల్ తోగ్గుడెం రైల్వే స్టేషన్ నుండి కేసిఎస్‌పి వరకు గల 16 కిలోమీటర్ల రైల్వే లైన్ పనులు 26 సంవత్సరాలుగా 24 మంది కాంట్రాక్ట్ కార్మికులు బొగ్గు రవాణాకు ఎటువంటి అంతరాయం కలగకుండా సివిల్ విభాగం ఆధ్వర్యంలో రక్షణ సూత్రాలు పాటిస్తూ ఉదయం 8 గంటలకు మస్టర్ పడి బొగ్గు రవాణా గూడ్స్ రైళ్లు నిరంతర ప్రయాణానికి అంతరాయం కలగకుండా పనులు చేస్తూ సాయంత్రం నాలుగున్నర గంటల వరకు లైన్ పరిసర ప్రాంతాల్లో ఉండవలసి ఉంటుందన్నారు. పవర్ ట్రాక్షన్ ఏర్పడటం వల్ల ట్రాక్ లైన్‌కు ఇరు వైపులా చెట్లను తొలగించడం జరిగిందని, దీంతో ఏ కాలం అయినా కార్మికులు భోజనం చేసి కొంత విశ్రాంతి తీసుకోవాలంటే ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వారి ఇబ్బందిని గుర్తించి కూనవరం రైల్వే గేట్ సమీపంలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో రెస్ట్ షెల్టర్ నిర్మించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు వి శంకర్, టి రామకృష్ణ, ఎం హౌసింగ్, ఉప్పల శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సేవాసమితి సభ్యులతో నిమ్మి ఆనంద్ సమీక్ష



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)– తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని విజయవంతం చేయడం కోసం సింగరేణి కాంగ్రెస్ ఇల్లందు ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సింగరేణి సేవా సమితి సభ్యులతో వై.సి.ఓ.ఎ క్లబ్ నందు నిర్వహించిన సమీక్ష సమావేశంలో నిమ్మి ఆనంద్ మాట్లాడుతూ జూన్ 2 న జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ ఉత్సవాలలో భాగంగా సింగరేణి యాజమాన్యం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా స్టాల్స్, తెలంగాణా పరుగు మొదలగు వాటిలో సేవా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవి మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, సేవా కార్యదర్శి విజయ ఇతర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు

దమ్మపేట,సూర్య (మేజర్ న్యూ స్)– మండల కేంద్రంలో జిసిసి ఆవరణ ప్రాంగణంలో వేంచేసి ఉన్న శ్రీ విజయ మహాగణపతి శ్రీ మర్రి భక్తాంజనేయ స్వామి దేవాలయ మందిరాలలో శనివారం హనుమత్ జయంతిని పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు మందిరాల స్థానాధిపతి చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి తెలిపారు. జిసిసి మేనేజర్ సుగ్గల నరసింహారావు, అకౌంటెంట్ యార్లగడ్డ పోలా రావు, జిసిసి హమాలి వర్కర్స్ యూనియన్ భోగం సత్యం మర్రి భక్తాంజనేయ స్వామి భక్త కమిటీ మాడా హరికృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం 8:30 నుండి 11 గంటల 30 నిమిషాల వరకు స్వామివారికి విశేష ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, 5 వేల నాగవల్లి దళ పత్రాలతో విశేష అర్చన, సహస్ర కుముద పుష్పాలతో పరాశర సంహిత విధానంలో మర్రిభక్తాంజనేయ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులు ఎటువంటి రుసుము చెల్లించకుండా పూజా క్రతువుల్లో పాల్గొనవచ్చు అని అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు హనుమాన్ శోభాయాత్ర మందిరాల వద్ద నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

## రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు సకాలంలో ఇవ్వాలి

**– అధికధరలకు విత్తనాలు అమ్ముతున్న డీలర్లపై చర్యలు తీసుకోవాలి**

**–బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)– రైతులకు వెంటనే పచ్చిరొట్ట విత్తనాలు, ఎరువులు సకాలంలో అందజేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వొకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం కొనుగోలు చేయని పరిస్థితి ఉందన్నారు. వడ్ల కొనుగోళ్లలో కట్టింగ్ పేరుతో దోచుకుంటున్నారని ఆరోపించారు. రైతులు ఎరువులు,పచ్చిరొట్ట విత్తనాల కోసం క్యూలైన్లు కట్టడం దారుణమన్నారు. బీటీ–2 రకం పత్తి గింజల ఎమ్మార్పీ రూ 864 లు ఉంటుందని కానీ యుఎస్ అగ్రసీడ్స్ రకం విత్తనాలను బ్లాక్ మార్కెట్ లో రూ 1600 ల నుండి రూ 2000 వరకు అమ్ముతున్నారని అటువంటి డీలర్లను గుర్తించి వారి డీలర్ షిప్ రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులు విత్తనాలు కొనడానికి ఖరీఫ్ సీజన్ రైతు భరోసా నిధులు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే రైతులకు జిలుగు,పిల్లిపెసర,పెసర విత్తనాలు మరియు కంది గింజలు ఇవ్వాలని కోరారు. గత సీజన్ లో నకిలీ విత్తనాల వల్ల చాలా మంది వరి,మిర్చి వేసిన రైతులు నష్టపోయారని ఈ సీజన్ లో న్యాణమైన విత్తనాలు సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగా రవిశంకర్, సందెలా సందీప్,సమీర్,నన్ను, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సేవ చెయ్యటం దైవ సేవతో సమానం

**–ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– విద్యుత్ ప్రమాదంలో దివ్యాంగుడిగా మారిన బర్మా క్యాంపుకు చెందిన గుబ్బల సతీష్ కు శస్త్ర చికిత్స కోసం శ్రీనగర్ కాలనీ ఉపసర్పంచ్ లయన్ లగడపాటి రమేష్ చంద్ రూ 18 వేల ఆర్థిక సహాయాన్ని కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేయడం దైవ సేవతో సమానమని దివ్యాంగులకు చేయూతనందించి ప్రోత్సహిస్తే ఉన్నత స్థితికి చేరుకుంటారన్నారు. గుబ్బల సతీష్ కి ప్రభుత్వ నుండి సహకారం అందించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి షాబీర్ పాషా, టివిపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గుండపునేని, కళా బాబు రెడ్డి, చాంద్ పాషా, కాటి నాగేశ్వరరావు, శైలజ , గోవిందు తదితరులు పాల్గొన్నారు.



# స్కూలు గ్రాండ్ కు వినియోగించిన వివరాలు క్యాష్ బుక్‌లో నమోదు చేయాలి





గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పర్యవేక్షణలో భాగంగా జిల్లా విద్యాధికారి ఎం వెంకటేశ్వర చారి, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ నగిన సతీష్ కుమార్ తో కలిసి గుండాల మండలంలోని పాఠశాలలను గురువారం సందర్శించారు. ఈ తనిఖీలో భాగంగా ఎంపీపీఎస్ మోదుగుల గూడెం పాఠశాల సందర్శించినప్పుడు ఆ పాఠశాలలో డ్రింకింగ్ వాటర్ కొరకు ఏర్పాటుచేసిన ట్యాంక్ సరిగా లేదని దానికి వెంటనే సరి చేయాలని సూచించారు. ముక్తి గుంపు ముత్తాపురం పాఠశాలలో రిపేర్లు అవసరం ఉన్నప్పటికీ ఎస్టిమేషన్ పెట్టకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. పడుగొనిగూడెం పాఠశాలలో స్కూల్ గ్రాండ్ వినియోగంపై రికార్డులు చూపకపోవడం పై షోకాజు నోటీస్ జారీ చేశారు. గుండాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ కు సంబంధించి అన్ని రికార్డులు పరిశీలించి, ఖర్చు వివరాలు సరిగా నమోదు చేయాలని, నిధులు దుర్వినియోగం జరిగినచో శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగినది. అనంతరం మండలంలో అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి అమ్మ ఆదర్శ పాఠశాలల పనులలో ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పనులన్నీ పూర్తయ్యే విధంగా చూడాలని, ప్రతి పాఠశాలకు ట్యాబు ను ఇవ్వడం జరిగిందని, ఫ్రీ గా డేటా కూడా అందిస్తున్నామని వాటిని ఉపయోగించి రిపోర్టింగ్ వెంటనే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, ఎంఈఓ కృష్ణయ్య, ఎంఎంఓ పార్వతమ్మ , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్ పిలు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని గుండాల ఎస్సై కిన్నెర రాజశేఖర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విత్తనాలు, ఎరువుల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసి షాప్ ఓనర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటరమణ, ఏఈఓ లెనిన్ పాల్గొన్నారు.

## కోర్టు సూపరింటెండెంట్ రషీద్ అలీ ఖాన్ పదవి విరమణ

### – జిల్లా కోర్టులో ఘన సన్మానం..

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణం లోని మీటింగ్ హాల్లో సూపరింటెండెంట్ గా పనిచేసిన రషీద్ అలీ ఖాన్ గురువారం పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, కోర్ట్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మార్చ్ 1983 వ సంవత్సరంలో స్టేనో గ్రాఫర్గా కోర్టులో జాయిన్ అయ్యాడు. 27 సంవత్సరాలు అప్రతీహత తంగా పనిచేశాడు. ఆ తదుపరి కోర్టు సూపరింటెండెంట్ గా ప్రమోషన్ వచ్చి, మణుగూరు కోర్టులో, కొత్తగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో, ఖమ్మం ఎస్సీ ఎస్టీ స్పెషల్ కోర్టులో,,ఖమ్మం సబ్ కోర్టులో,కొత్తగూడెం సబ్ కోర్ట్ లో పనిచేస్తూ మే 2017 న రిటైర్ అయ్యారు. ఆ తదుపరి 5నపు జిల్లా కోర్టు కొత్తగూడెంలో డిసెంబర్ 2018 లో కాంట్రాక్ట్ బేసిస్ పై సూపరింటెండెంట్ గా జాయిన్ అయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆవిర్భవించి, మొదటి అదనపు జిల్లా కోర్టులో సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో సూపరింటెండెంట్ చేస్తూ పదవి విరమణ చేశారని, నిబద్ధతతో ఫ్రాంప్ట్ గా పని చేసే వారని స్టాఫ్ అందరికీ మార్గదర్శకులు అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి రమేష్, దీకొండ రవి, లగడపాటి సురేష్, మీనా కుమారి,ఉష,బి. సిద్దార్థ,సాయి కృష్ణ,ప్రణవి, రామ్ కుమార్,స్రవంతి,పుష్ప, అన్వర్, ఈ కోర్ట్స్ సిస్టమ్ ఆఫీసర్ నరేష్, మెందు రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



## రాజముద్ర లో చార్మినార్ చిత్రాన్ని ఏర్పాటు చెయ్యాలి

### –మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా.






కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందిస్తున్న తెలంగాణ రాజ ముద్ర లో చార్మినార్ చిత్రాన్ని ఏర్పాటు చెయ్యాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండి. యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ లోని చార్మినార్ కు ఒక విశిష్టత ఉన్నదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా రూపొందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వచిత్రాన్ని రూపొందించడంలో అధికార ప్రతిపక్ష పార్టీల, ప్రజాసంఘాల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయంతో తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని రోపొందిచడం సమంజసం కాదని, కావున రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర చిహ్నాం రుపొందించడం పై పునరాలోచన చేసి తెలంగాణ రాజ ముద్ర నందు చార్మినార్ చిత్రాన్ని ఏర్పాటు చెయ్యాలని కోరుతూ ఈ మేరకు ముఖ్యమంత్రికి లేఖ రాసినట్టు తెలిపారు.

## పల్లంటి ప్రభావతిని పరామర్శించిన ఎంపీ హర్షకుమార్

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని మొరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన పల్లంటి ప్రభావతి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుంది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ గురువారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం యోగ క్షేమాలు అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వారితోపాటు పల్లంటి రమేష్ కాంగ్రెస్ పార్టీ మహిళ జిల్లా కార్యదర్శి బోడ దివ్య ,కూరపాటి దాసు, సాయి బొజ్జ వెంకటేశ్వర్లు, సెనగ పెద్ద పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### – లేబర్ ఆఫీసర్ కు ఏఐటీయూసీ వినతి.

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వివిధ కేటగిరీలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మణుగూరు లేబర్ ఆఫీసర్ కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మణుగూరు సింగరేణి లో వివిధ కేటగిరీల కింద పనిచేస్తున్నటువంటి కాంట్రాక్టు కార్మికులైన కోల్ శాంపిల్స్, కార్మికులు, హిందుస్థాన్ కంపెనీ కార్మికులు రెండు నెలలుగా జీతాలు చెల్లించడం లేదన్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని, సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం కనబడడం లేదని అందుకే వారి సమస్యల పరిష్కారం కోసం లేబర్ కమిషనర్ కు ఏఐటీయూసీ రాతపూర్వకంగా వినతి పత్రాన్ని అందజేసిందన్నారు. రెండు నెలలుగా జీతాలు లేక కిరాయిలకుంటూ భార్య,పిల్లలతో అర్ధాకలతో అలమటిస్తూ నానా ఇబ్బందులు పడుతున్న ,వారిని వెట్టిచాకిరి చేపిస్తూ కనీస వేతనం కూడా ఇవ్వడం లేదని, రావాల్సినటువంటి పీఎఫ్ ,గ్రాడ్యుటి, ఈఎస్ఐ లేదనీ, కనీసం జీతం కూడా చెల్లించే పరిస్థితి లేదని వారు వాపోయారు. కొత్తగూడెం, మణుగూరు, సత్తుపల్లి ,ఇల్లెందు, భూపాలపల్లి డివిజన్లలో ఇప్పటికే కోల్ శాంపిల్స్ సమ్మెలో పాల్గొన్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కు. ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. సమస్యలపై స్పందించిన లేబర్ కమిషనర్ ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లనున్నారు. వినతి పత్రం అందించిన వారిలో ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఆదేర్ల సురేందర్, హిందుస్థాన్ కంపెనీ అధ్యక్షులు అవినాష్, కోల్ శాంప్లింగ్ సంఘం అధ్యక్షులు సందీప్, సీతారాములు తదితరులు ఉన్నారు.



సూర్య www.suryaa.com

శుక్రవారం 31, మే 2024

# కారుణ్య మరణం పై సమగ్ర విచారణ చేపట్టండి

**–జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘాలు,దళిత కుల సంఘాలు**



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)– కారుణ్య తల్లిదండ్రుల గొంతు మూసేసి కారుణ్య మరణ విషయం పై తమకు ఏమి సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తున్న మారుతి కళాశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిడియస్‌యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృధ్వీ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా, పిడియస్‌యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగల శివ ప్రశాంత్, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు కొప్పుల జీవన్ డిమాండ్ చేశారు. కారుణ్య మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని విద్యార్థి సంఘాలు, దళిత కుల సంఘాల ఆధ్వర్యంలో గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారుణ్య మృతి సంఘటనపై కళాశాల యాజయాన్యం తెలిపిన వివరాలు అనేక అనుమానాలు కలిగి ఉన్నాయని ఈ విషయంపై కళాశాల యాజమాన్యం బాధ్యతా యుతంగా నేటికి పోలీస్ స్టేషన్లో ఎందుకు ఫిర్యాదు చేయలేదన్నారు. అంతే కాకుండా సరియైన సమాచారం ఇవ్వకుండా విద్యార్థిని బాతురూం లో జారిపడిందని, భవనం పై నుండి కండ్లు తిరిగి జారి పడిపోయిందని, ఆత్మహత్యకు పాల్పడిందని భిన్నమైన కోణాలతొ రకరకాల కారణాలు చెప్పడం హస్యా స్పదంగా ఉందని అన్నారు. కళాశాల యాజమాన్యం వారు చెప్పిన కారణాలతో మృతి చెందినట్లుగా కారుణ్య మృత దేహం కనపడలేదని ఎందుకంటే కారుణ్య మృత దేహంపై అనుమానస్పద గాయాలు ఉన్నాయని ఈ విషయాలను తల్లిదండ్రులే స్వయంగా మీడియా సమక్షంలొ తెలిపారని వారు మాట్లాడిన విడియోలు అన్ని టివి చానల్స్, ప్రింట్ మీడియా, సోషల్ మీడియాలో ప్రసారం అయినాయని తెలిపారు.కారుణ్య మరణం హత్యనా...? ఆత్మ హత్యనా...? అని తెలియాల్సి ఉంది అని హత్య చేయబడినా, తనంతట తానే ఆత్మహత్య చేసుకున్నా దినికి పూర్తి బాధ్యత మారుతి కళాశాల యాజమాన్యమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.మారుతి కళాశాలలో వందలాది మంది విద్యార్థినీలు వసతిగృహంలో ఉన్నారు. కావున భవిష్యత్తులో విద్యార్థినీలకు ఈ లాంటి సంఘటనలు జరగకుండా రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు.కారుణ్య మరణంపై సమగ్ర విచారణ చేపట్టాలని విద్యార్థి సంఘాలు, దళిత, కుల సంఘాలు శాశ్వత సామాజిక న్యాయం జరిగే వరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

# సింగరేణి కార్మికవాడల్లో అధిక ఉష్ణోగ్రతలు

**–ప్రజలకు రక్షణ కల్పించడంలో విఫలమైన సింగరేణి యాజమాన్యం**
**–కార్మిక వాడల్లో అత్యధిక ఉష్ణోగ్రతకు సోలార్ ప్లాంట్లు కారణమా?**
**–కార్మిక వాడల్లో రోడ్లపై నీళ్లు చల్లి ఎండ తీవ్రత నుండి ప్రజలకు కాపాడాలి**
**–పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ డిమాండ్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్ )– కొత్తగూడెం సింగరేణి కార్మిక ప్రాంతాల్లో అత్యధిక ఉష్ణోగ్రత నుండి కార్మిక వాడ ప్రాంత ప్రజలను రక్షించేందుకు సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని పదో వార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రామవరం ,రుద్రంపూర్, గౌతమ్ పూర్ ,త్రీ ఇంక్లైన్, ఫోర్ ఇంక్లైన్ తదితర గ్రామాల్లో సింగరేణి ఓసి అలాగే సింగరేణి ఏర్పాటుచేసిన సోలార్ ప్లాంట్ల వల్ల అత్యధిక ఉష్ణోగ్రత పెరిగి తదితర ప్రాంతాల ప్రజలు వడదెబ్బ గురవుతున్నారని, ప్రజలకు రక్షణ కల్పించడంలో అధికారుల వైఫల్యం చెందుతున్నారని ఆమె ఆరోపించారు. ఉష్ణోగ్రత తీవ్రత పెరిగినప్పుడు సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం రోడ్లపై నీళ్లు చల్లె చర్యలు తీసుకోవాలని ఆమె సింగరేణి యాజమాన్యానికి , ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు కోసం ప్లాంటేషన్లు అడవి మొత్తాన్ని నరికేసి సోలార్ ప్లాంట్ లు ఏర్పాటు చేయటం వల్ల పచ్చని చెట్ల గాలి లేక తీవ్ర ఉష్ణోగ్రత పెరిగిందని దీనికి కారణం సోలార్ ప్లాంట్ లేనని ఆమె అనుమానాన్ని వ్యక్తం చేశారు. తక్షణమే సింగరేణి యాజమాన్యం సింగరేణి కార్మిక ప్రాంతాలపై రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఒకవైపు ఎండ తీవ్రత వల్ల కార్మిక ప్రాంత ప్రజలు మంచినీళ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే రెండు పూటలా మంచినీళ్లు ఇచ్చి కార్మిక ప్రాంత ప్రజలను ఆదుకోవాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలి

**– పర్యావరణ డైరెక్టర్ కత్తుల తరుణ్**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా కోయగూడెం ఉపరితల గని నందు కేంద్ర ప్రభుత్వ పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ, హైదరాబాద్ విభాగ డైరెక్టర్,సైంటిస్టు కత్తుల తరుణ్ కుమార్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్, జిఎం కార్పొరేట్(ఎన్విరాన్మెంట్) శ్రీ జేవిఎల్ గణపతి, కోయగూడెం ఉపరితల గని అధికారులు వారికి స్వాగతం పలికారు. అనంతరం కోయగూడెం ఉపరితల గని నందు పర్యావరణ పరిరక్షణ కొరకు తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి వారు వ్యూ పాయింట్ నుండి క్వారిలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించి రోజు వారి ఉత్పత్తి వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ను అడిగి తెలుసుకున్నారు. కోయగూడెం ఉపరితల గని లో పర్యావరణ పరిరక్షణ కొరకు తీసుకుంటున్న చర్యలు మొక్కల పెంపకం, డంప్ యార్డ్ పై మొక్కల పెంపకం, ఇంకుడు గుంతలు, రాక్ టో వాల్, ఇ.టి.పి, యస్.టి.పి, నీటిని శుద్ధం చేయు తీరును జిఎం వారికి వివరించారు. అనంతరం గని ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ నిబంధనలను అమలు పరుస్తున్న తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో కోయగూడెం ప్రాజెక్ట్ అధికారి వి.శ్రీనివాసరావు, మేనేజర్ రాజు, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివ శంకర్, డిజీఎం ఫారెస్ట్ హరి నారాయణ,ఏరియా పర్యావరణ అధికారి ధనుంజయ రెడ్డి, రవి కిరణ్,కార్పొరేట్ పర్యావరణ విభాగం అడిషనల్ మేనేజర్,సిహెచ్ శ్రీనివాస్,ఇతర అధికారులు శ్రీకాంత్, నరేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## విజ్ఞానదాయకంగా పర్సా సత్యనారాయణ శతజయంతి కార్యక్రమాలు

**– సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్**

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–కార్మిక ఉద్యమ నిర్మాత,స్వాతంత్ర సమరయోధులు, పాల్వంచ మాజీ ఎమ్మెల్యే,సిఐటియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి అధ్యక్షులు, సిపిఎం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు స్వర్గీయ పర్సా సత్యనారాయణ శత జయంతి కార్యక్రమాలు శుక్ర,శనివారాల్లో రెండు రోజులు కొత్తగూడెం క్లబ్ లో విజ్ఞానదాయకంగా నిర్వహించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ తెలిపారు.గురువారం స్థానిక మంచి కంటి భవన్లో జరిగిన టౌన్ కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పర్సా శతజయంతి ముగింపు కార్యక్రమాల సందర్భంగా మొదటి రోజు పర్సా సత్యనారాయణ సమకాలీనులకు వారి కుటుంబాలతో ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు. అనంతరం కార్మిక వర్గాన్ని చైతన్యం చేసే విధంగా మతోన్మాదం–కార్మిక వర్గం పై ప్రభావం, రెట్టింపు అవుతున్న శ్రామిక మహిళల పనిభారం, సాంస్కృతిక దాడి, శ్రామిక మహిళలు, కర్తవ్యాలు, ప్రభుత్వ రంగం ,ప్రైవేటీకరణ, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం, ప్రభుత్వ విధానాలు అనే అంశాలపై సెమినార్లు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. కార్యకర్తలను, కార్మిక వర్గాన్ని సైద్ధాంతికంగా వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ వారిలో చైతన్యం తీసుకురావడం అంటే పర్సా సత్యనారాయణ కి ఇష్టమైన అంశంగా ఆయన తెలియజేశారు. అందుకోసం శతజయంతి సందర్భంగా విజ్ఞానదాయకంగా కార్మిక వర్గాన్ని చైతన్యం చేసే విధంగా రెండు రోజులు పాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. పర్స ఉద్యమ అనుభవాలను గుర్తు చేస్తూ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జాతీయ నాయకత్వం, రెండు తెలుగు రాష్ట్రాల రాష్ట్ర నాయకత్వం వివిధ జిల్లాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని ఆయన తెలియజేశారు. పర్సా సత్యనారాయణ శతజయంతి కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, టౌన్ కమిటీ సభ్యులు డి వీరన్న, సందకూరి లక్ష్మి, జునుమాల నగేష్, నందిపాటి రమేష్, జయశ్రీ, ఆవుల శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



## జీఎం ని సన్మానించిన ఏఐటీయూసీ నాయకులు



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–పదవీ విరమణ చేస్తున్న జీఎం పర్సనల్ బి. హనుమంతరావుని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ సమక్షంలో కార్పొరేట్, కేజీఎం ఏరియా ఆఫీస్ బేరర్స్ బొకే , శాలువాలతో ఘనంగా సన్మానించారు. అయన తన శేష జీవితం కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యంతో గడపాలని వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, వీరస్వామీ, వి.మల్లికార్జున రావు, ఎస్.వి రమణ మూర్తి, క్రిస్టోఫర్, ఎస్ నాగేశ్వర రావు, హుమాయూన్, సందేబోయిన శ్రీనివాస్,రాజేశ్వర రావు, ఎస్.రాము, శేషగిరి రావు, జె. గట్టయ్య, అన్యం లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్ష నిర్వహించిన డైరక్టర్ (పా)






కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) - సింగరేణి అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ ల అధిపతులతో కొత్తగూడెం ఇల్లందు క్లబ్ లో జనరల్ మేనేజర్(పర్సనల్) ఐఆర్ , పిఎం ఆధ్వర్యం లో గురువారం సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా సింగరేణి డైరక్టర్ పర్సనల్ , ఆపరేషన్స్ ఎన్వికె శ్రీనివాస్ హాజరై ఏరియాల వారీగా సమీక్షను నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ఎన్వికె శ్రీనివాస్ గ్రీవెన్స్ మానిటరి సిస్టమ్, విధులకు గైర్హాజరు అయ్యే కార్మికుల డిసిప్లీనరి ప్రొసీడింగ్స్, పెండింగ్ లో ఉన్న కోర్టు కేసులు, కారుణ్య నియమకాలు, ఆన్లైన్ ద్వారా సిఎంపిఎఫ్ క్లెయిమ్స్ ను త్వరగతిన సెటిల్ చేసే విధానం గురించి సమీక్షించారు. అదేవిధంగా సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డ్, పెండింగ్ లో ఉన్న ఎస్ సి, ఎస్ టి బ్యాక్లాగ్ టైమ్-రేటెడ్ ఖాళీల భర్తీ , ఉద్యోగుల, వారి కుటుంబ సభ్యుల వివరాలను, వారి ఫోటోలను స్కాన్ చేసి ఈపియఆర్ లో పొందుపరిచే డిజిటలైజేషన్ వంటి అంశాలపై ఏరియాల వారీగా సమీక్షించారు. అనంతరం అయన మాట్లాడుతూ విధులకు గైర్హాజరయ్యే ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించి విధుల నుండి డిస్మిస్ అవ్వకుండా చూడాలని, కోర్టు కేసులకు సంబంధించి ప్రతి డేటాను, ప్రతీ ఉద్యోగి వివరాలను ఆన్లైన్ లో పొందు పరచాలన్నారు. ఉద్యోగుల క్వార్టర్స్ వివరాలను ఎస్ఏపిత లో పొందు పరచాలని, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డుల లైఫ్ సర్టిఫికేట్ సమర్పించని వారికి వారి ఫోన్ నెంబర్ కి మెసేజ్ ద్వారా సమాచారం అంధించాలని, ఉద్యోగులు ఇచ్చే గ్రీవెన్స్ ను పోర్టల్ లో పొందుపరచి వాటిని త్వరితగతిన పరిష్కరించి వాటి స్థితి గతులను ఎప్పటికప్పుడు పోర్టల్ లో పొందుపరచాలని తెలిపారు. అనంతరం సింగరేణి సంస్థ లో పర్సనల్ డిపార్ట్ మెంట్ సుధీర్ఘ సేవలు అంధించి జనరల్ మేనేజర్(పర్సనల్) ఐఆర్, పిఎం గా పదవీ భాధ్యతలు నిర్వహిస్తూ ఈ నెల 31 న పదవీ విరమణ పొందుతున్న బి.హనుమంత రావు ని సింగరేణి డైరక్టర్ పర్సనల్, ఆపరేషన్స్ ఎన్వికె శ్రీనివాస్, అన్ని ఏరియా ల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు శాలువా, పుష్పగుచ్చం, జ్ఞాపికతో ఘనముగా సత్కరించి డిపార్ట్మెంట్ కి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్(సెక్యూరిటీ) జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ ఆర్సి బిఆర్ ధీక్షితులు, జిఎం(పర్సనల్) ఈఈ, సిఎస్ఆర్ కవితా నాయుడు, జిఎం(ఎఫ్,ఏ) ఎం.సుబ్బా రావు, కార్పొరేట్ పర్సనల్ డిపార్ట్మెంట్ , 11 ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగింపు





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం రుద్రంపూర్ ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు లో గురువారం నిర్వహించడం జరిగింది.సింగరేణి వ్యాప్తముగా 11 ఏరియాలలో ప్రతీ ఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంప్ లలో భాగముగా ఈ ఏడాది కూడా సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యం లో 2024-25 సంవత్సరంకు గాను 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు (బాలురు మరియు బాలికలకు) కొత్తగూడెం పరిసర ప్రాంతాల పిల్లలకు అనుబవజ్ఞులైన శిక్షకులచే సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.ఈ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పాల్గొనడం జరిగింది.సందర్భంగా వారు ఈ ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో పాల్గొన్న చిన్నారులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ చదువులతో పాటుగా చిన్నారులకు క్రీడాల యందు కూడా ప్రావీణ్యం ఉండాలని ప్రతి ఒక్కరికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ శిక్షణ శిబిరంలో తీసుకున్న శిక్షణను తర్వాత కూడా అభ్యాసంలో ఉంచుకొని వారు మెరుగైన స్థాయిలో క్రీడలలో ప్రదర్శనలు చేయాలని అలాగే క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి , ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయన్నారు. పిల్లలలో క్రీడా స్ఫూర్తితో పాటు వ్యక్తిగత వికాసాన్ని కూడా ఉపయోగకరంగా ఉంటుందని చిన్నారులకు ఏ ఏ క్రీడలలో ప్రావీణ్యం ఉందో అట్టి క్రీడలను ఆసక్తిగా నేర్చుకొని ప్రావీణ్యం సాధించి ఉన్నత స్థాయిలను చేరుకోవాలని అన్నారు. అనంతరం ఈ ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో పాల్గొని శిక్షణ పొందిన చిన్నారులకు క్రీడ దుస్తులను బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ బి.శివకేశవరావు, హానర్బుల్ సెక్రెటరీ డివై. పిఎం. ఎం శ్రావణ్ కుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జే.శంకర్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే. గట్టయ్య, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్ మరియు కే.శ్రీనివాసరెడ్డి, అజ్మీర మహేష్ క్రీడలకు శిక్షణ ఇచ్చు శిక్షకులు, క్రీడలను నేర్చుకొనుటకు వచ్చిన పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# రైతులకు ఎలాంటి సమస్య లు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలి

ఖమ్మం, సూర్య బ్యూరో మే 30:



జిల్లాలో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వ్యవసాయ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వ్యవసాయ శాఖ అధికారులు, పిఏసీఎస్ సిఇఓ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విత్తన అమ్మకాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిఏసీఎస్ లకు కేటాయించిన విత్తనాలు విత్తన విక్రయ కేంద్రాల ద్వారా వెంట వెంటనే అమ్మకాలు చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు కూపన్లు జారీ చేశాక విక్రయ ప్రక్రియ ఆపకూడదని, రైతులకు ఇబ్బందులు కల్గించవద్దని ఆయన అన్నారు. సరఫరా చేసిన విత్తనాల అమ్మకం చేస్తే, తిరిగి ప్రభుత్వం నుండి విత్తనాల సరఫరా జరుగుతుందని ఆయన అన్నారు. విత్తన విక్రయ కేంద్రాల్లో స్టాఫ్ పెంచాలని, అమ్మకం ఆలస్యం చేస్తే, క్యూ లైన్లు పెరిగి సమస్యలు వస్తాయని అన్నారు. కేంద్రాల వద్ద చల్లని త్రాగునీరు, నీడకు షామియాన, కుర్చీలు తదితర మౌళిక సదుపాయాలు కల్పన చేయాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు విత్తన విక్రయ కేంద్రాల వద్ద ఉండాలన్నారు. పచ్చిరొట్టె, పత్తి విత్తనాలకు జిల్లాలో ఎలాంటి కొరత లేదన్నారు. అన్ని రకాల విత్తనాలు సమాన దిగుబడులు ఇస్తాయని, వాతావరణం, నిర్వహణపై దిగుబడి ఆధారపడి ఉంటుందని, ఈ విషయమై రైతులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. విత్తనాలు సరసమైన ధరలకు, సకాలంలో అందించాలన్నారు. తనిఖీలు చేపడుతూ, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. గ్రామాల్లో లైసెన్స్ లేని, గుర్తుతెలియని వ్యక్తులు విత్తన అమ్మకాలు చేపత్తితే, వ్యవసాయ అధికారులు రిపోర్ట్ చేయాలని ఆయన తెలిపారు. రైతులకు అవగాహనకై విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, శ్రీనివాస రెడ్డి, ఏవోలు రాజు, ఛాయా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

